**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :112 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, శుక్రవారం.14.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## జనసేనలో పుష్కరోత్సవం - పన్నెండేండ్ల సంబురాలు షురూ

**నాడు ఏకైక సేనాని..**
**నేడు జయకేతన ధారి**
**ఇదే పవనిజం విలాసం**
**భవిష్యత్ కార్యాచరణకు అంతా సిద్ధం**
**12 ఏళ్ల చరిత్రలో ఇదొక పుష్కర ఘట్టం**
**జయకేతనం సభకు పరవళ్లు తొక్కనున్న జనసైన్యం**
**రేపు సాయంత్రం భారీ బహిరంగసభ**
**చిత్రాడలో సందడి చేయనున్న అభిమానులు**




అమరావతి, పలనాడు జ్యోతి : ఉద్దానం కిడ్నీ బాధితుల వ్యథపై గళం విప్పి.. బాధితులకు బాసటగా నిలిచి.. కాలుష్య కాసారంగా మారబోతున్న గోదావరి ఆక్వా ఫుడ్ పార్క్‌ని అడ్డుకుని.. జనంలో జనసేన పోరాట పటిమను నిరూపించిన పవన్ కళ్యాణ్.. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ద్రోహాన్ని ధ్వంసం చేసే క్రతువులో నేను సైతం అంటూ బీజేపీ, టీడీపీకి రాజకీయ మద్దతు పలికారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అంపశయ్యపైకి చేర్చారు. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ కోలుకోలేని స్థితికి తీసుకువచ్చారు. 2019 ఎన్నికల్లో తన బలం.. బలగాన్ని అంచనా వేసుకునేందుకు ఒంటరి పోరాటం చేశారు. ఫలితం ఆరు శాతం ఓట్లతో తన శక్తి తెలుసుకున్నారు. గెలిచిన ఒకే ఒక ఎమ్మెల్యే కూడా గోడదూకి పారిపోగా.. ఎక్కడా తగ్గలేదు. నీరసించలేదు. దిగులు చెందలేదు. ప్రజలే తన బలం అని నిర్ధారించుకుని.. ప్రజా సమస్యల్నే ఆయుధంగా మలచుకుని.. ఒకే ఒక సైన్యాధ్యక్షుడి భుజాన జెండాను లక్షలాది జెండాలుగా రెపరెపలాడే స్థితికి జనసేనను తీర్చిదిద్దారు. 2024 ఎన్నికల్లో కూటమి భాగస్వామిగా.. వందకు వంద శాతం విజయాన్ని అందుకుని ఇప్పుడు పుష్కరోత్సవ సంబురాల వేళ జయకేతనం ఎగురవేస్తున్నారు.

సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు..

జయకేతనం భారీ బహిరంగసభకు సంబంధించిన ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఏర్పాట్లను మంత్రి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, మరో మంత్రి కందుల దుర్గేశ్ పరిశీలించారు. సభ నిర్వాహణలో లోటుపాట్లు లేకుండా వివిధ కమిటీల నాయకులు, రాష్ట్ర నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాక కోసం ప్రత్యేక హెలిపాడ్ సిద్ధం చేశారు. సభా స్థలంలో 12 అంబులెన్సులు, మెడికల్ బృందాలను సిద్ధం చేశారు. ఇక వీర మహిళలు, మహిళ కార్యకర్తల కోసం ప్రత్యేక గ్యాలరీలు, సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

ప్రత్యేక హెలిప్యాడ్, సకల ఏర్పాట్లు..

శుక్రవారం సాయంత్రం 3.30 గంటల నుంచి జనసేన ఆవిర్భావ సభ మొదలవుతుంది. న భూతో అనేలా జయకేతనం ఆవిర్భావ సభను నిర్వహించేందుకు 1600 మంది పోలీసులతో భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రం నలు వైపుల నుంచి వచ్చే వారికి ప్రత్యేక ఏర్పాట్లతో పాటు భోజనం, మంచినీరు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో కూటమి పార్టీ ఏర్పాటులో ..కూటమి ప్రభుత్వం ఏర్పడానికి కీలక పాత్ర పోషించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో ప్రసంగించనున్నారు. రాబోయే నాలుగేళ్లలో ప్రజలకు ఏం చేస్తామో.. వివరించనున్నారు. జనసేనాని సూచనలు, ఆదేశాలు, పిలుపుకోసం అభిమానులు ఆశతో, ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఐదుగురు అభ్యర్థులు ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవంగా ఎన్నిక

హైదరాబాద్, పలనాడు జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. నేటితో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసింది.. మొత్తం అయిదు స్థానాలకు అయిదు నామినేషన్ లు దాఖలు కావడంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగీవ్రమైంది. కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లకు ఎమ్మెల్సీ టికెట్లు కేటాయించగా, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యంలు అభ్యర్థులుగా ఉన్నారు. కాంగ్రెస్, సీపీఐ పొత్తులో భాగంగా ఒక సీటును సీపీఐకి ఇచ్చింది . ఇప్పుడు ఈ అయిదుగురు ఎటువంటి పోటీ లేకుండా ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు.




## రెండు లక్షల మందికి ఏఐ ట్రైనింగ్ - మైక్రోసాఫ్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం -

అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్రంలోని యువతకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ , అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యాభివృద్ధి కోసం అంతర్జాతీయస్థాయి ప్రఖ్యాత సంస్థ మైక్రోసాఫ్ట్?తో ఏపీ ప్రభుత్వం కీలకమైన ఒప్పందం చేసుకుంది. అమరావతి సచివాలయంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ అధికారులు ఎంఓయుపై సంతకాలు చేశారు.



ఏడాదిలో 2 లక్షల మందికి శిక్షణ: వృత్తి విద్య, మాధ్యమిక పాఠశాల పిల్లలు, యువతలో ఏఐ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించి రాష్ట్రంలో ఐటీ ఆధారిత, ఇతర పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యవంతమైన సిబ్బందిని తయారు చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో ఏడాది వ్యవధిలో 2 లక్షలమంది యువతకు మైక్రోసాఫ్ట్ సంస్థ స్కిల్ డెవలప్?మెంట్ శిక్షణ ఇస్తుందని తెలిపారు. అంతర్జాతీయంగా ఏఐ, అధునాతన టెక్నాలజీల్లో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని, ఉద్యోగావకాశాలు పొందేందుకు మైక్రోసాఫ్ట్ శిక్షణ ఉపకరిస్తుందన్నారు.


అధికారులకు వంద గంటల ఏఐ శిక్షణ: రాష్ట్రంలోని 50 గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాలల్లో 500 మంది అధ్యాపకులు, 10,000 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ పై మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న 30 ఐటీఐలలో 30,000 మంది విద్యార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ఏఐ శిక్షణను అందిస్తారని వెల్లడించారు. ఏపిలో యునిసెఫ్ భాగస్వామ్యంతో పాస్పోర్ట్ టు ఎర్నింగ్ 2.0ని ప్రవేశపెట్టేందుకు వీలుగా 40,000 మందికి, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ సహకారంతో మరో 20,000 మందికి ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తారన్నారు. ప్రభుత్వ పౌర సేవలను మెరుగుపర్చడంతో పాటు ప్రభుత్వాధికారుల్లో సామర్థ్యం పెంపుదలకు 50,000 మందికి 100 గంటలపాటు ఏఐ శిక్షణను అందిస్తుందని మంత్రి వివరించారు.

తద్వారా ఏపీ ఎస్ ఎస్ డిసి తో సివిల్ సర్వీసెస్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తారన్నారు. శాఖల మధ్య సహకారంపై స్వీయ-అభ్యసన మార్గాలు, వర్క్‌షాప్‌లు, వెబినార్‌ల ద్వారా 20,000 మంది మంది సిబ్బందికి ఏఐ అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌ను అందిస్తారన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏఐ శిక్షణకు అవసరమైన భౌతిక మౌలిక సదుపాయాలను ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సమకూరుస్తుందని తెలిపారు. ఏఐ శిక్షణ అందించడానికి ఆయా విభాగాలను సమన్వయ పరుస్తుందన్నారు.

విద్యాసంస్థల్లో ఏఐ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టేందుకు అవసరమైన శిక్షణ, సర్టిఫికేషన్ను మైక్రోసాఫ్ట్ అందజేస్తుందని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దినేష్ కుమార్, మైక్రోసాఫ్ట్ సౌత్ హెడ్ ఫర్ గవర్నమెంట్ బిజినెస్ దినేష్ కనకమేడల, మైక్రోసాఫ్ట్ ఇండియా - సౌత్ ఏషియా డైరక్టర్ సందీప్ బంద్వేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ఏపీకి గేమ్ చేంజర్: చంద్రబాబు

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారన్నారు. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మర్పులు వచ్చాయని సీఎం తెలిపారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని గుర్తు చేశారు. రైతుల ఇబ్బందులు చూశాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. ప్రపంచబ్యాంకు జీతగాడన్నారు: విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. గతంలో ట్రాన్స్మిషన్ నష్టాలు 23 శాతం అని, దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనేనని సీఎం అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామన్నారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ను 83 శాతం పీఎల్ఎఫ్తో నడిపించామని తెలిపారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని అన్నారు. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమని సీఎం అన్నారు. ఇప్పటి వరకూ ఎక్సైజ్, మైనింగ్, పెట్రోల్, డీజిల్ లాంటి వాటితోనే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని, ఇప్పుడు విద్యుత్తో కూడా రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అదే సమయంలో ప్రజలకూ భారం ఉండకూడదన్నది ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మొత్తం 160 గిగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ రంగంలోనే ఇప్పటికి 5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, తద్వారా 3.70 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. కరెంటు స్వాపింగ్ విధానానికి స్వీకారం చుట్టాం: ఏపీలోనూ సౌర విద్యుత్ ఫలకాల ఉత్పత్తిపైనా ప్రభుత్వం దృష్టి పెట్టిందని వివరించారు. సోలార్ మాడ్యూల్స్ ఉత్పత్తి కోసం వచ్చే పరిశ్రమలకూ పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రకటించారు. విద్యుత్ భారం తగ్గించడానికి కరెంటు స్వాపింగ్ అనే విధానానికి కూడా స్వీకారం చుట్టామన్నారు. 600 మెగావాట్ల విద్యుత్ ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుంచి స్వాపింగ్ ద్వారా వస్తోందని వెల్లడించారు. విద్యుత్ స్వాపింగ్ ద్వారా రోజూ 7 కోట్ల రూపాలయలకు పైగా ఆదా అవుతోందని చెప్పారు. సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ఏపీకి గేమ్ చేంజర్ అని అన్నారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాం: గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయన్నారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని వైఎస్సార్సీపీ ప్రభుత్వం లోటు పరిస్థితికి తీసుకెళ్లిందని మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్ఛార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందని అన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామన్నారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందని తెలిపారు. సౌర, పవన విద్యుత్ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనేనన్నారు. ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్లు భారం వేశారు: 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైఎస్సార్సీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందని విమర్శించారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందన్నారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజానా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై రూ.32 వేల



కోట్ల భారం వేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. దాన్ని వెనక్కు తీసుకోలేం: టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్ఛార్జి , ట్రూ ఆప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందన్నారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.లక్ష కోట్లు అని అన్నారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు తమ ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమని తెలిపారు. యూనిట్ కొనుగోలు వ్యయం రూ.4.80కు తగ్గిస్తాం: ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని సీఎం వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలుకు రూ.5.16 వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం 4.80 రూపాయలకు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగించుకోవాలన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. 20 ఏళ్లపాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి: పీఎం సూర్యఘర్ కింద ప్రతి ఇంటిలోనూ విద్యుత్ ఉండనుందన్నారు. 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను ప్రతి ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని అన్నారు. ప్రతి ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందని తెలిపారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని అన్నారు. 20 ఏళ్లపాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది 20 లక్షల ఇళ్లపై ఈ తరహా రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తద్వారా 1440 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటు సోలార్ పంప్ సెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అన్నారు. రైతులు కూడా ఈ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సబ్ స్టేషన్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## పెన్షన్లపై మండలిలో హాట్ హాట్ చర్చ - కూటమిలోనే కొతలెక్కువన్న వైసిపి

అమరావతి, పలనాడు జ్యోతి : రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని.. దివ్యాంగుల పెన్షన్లను కూడా తగ్గించేశారని వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వివిధ కారణాలతో పెన్షన్లు తొలగిస్తున్నారన్నారు. పేదలకిచ్చే పెన్షన్ల విషయంలో భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ వాళ్ళవరికి పని చేయవద్దని సీఎం చంద్రబాబే చెప్పారంటూ వ్యాఖ్యలు చేశారు. నేడు మండలిలో ప్రశ్నోత్తరా సమయంలో సామాజిక పెన్షన్ల సంఖ్య తగ్గింపుపై ఆసక్తికర చర్చ జరిగింది. 14 వేల పెన్షన్లు తగ్గించినట్లు చెబుతున్నారని కానీ ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తే రెండు లక్షల పెన్షన్లు తగ్గించినట్లు అర్థం అవుతుందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇచ్చారా లేదా అని అడిగారు. వైసీపీ హయాంలో ఐదేళ్ళలో 13 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చామని రమేష్ తెలిపారు. పెన్షన్ల తొలగింపులో ఏ విధానాలు పాటిస్తున్నారని మరో సభ్యుడు మొండితో అరుణ్ కుమార్ ప్రశ్నించారు. పదిహేను రోజుల్లో దివ్యాంగుల సర్టిఫికెట్ ఇవ్వాలని కండిషన్ పెట్టారని, 13 పాయింట్లు వెరిఫికేషన్ చేస్తున్నారని అరుణ్ పేర్కొన్నారు.

పెన్షన్లు తగ్గించింది మీరే..

వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇస్తూ.. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అని



చెప్పుకొచ్చారు. 200 నుంచి 1000, 1000 నుండి 2000 చేసింది టీడీపీయే అని గుర్తుచేశారు. 3000 నుంచి 4000 రూపాయలకు పెంచింది కూడా కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. 13 శాతం జనాభాకు పెన్షన్ అందిస్తున్నామన్నారు. 2019 నుంచి 2024 వరకూ 24 లక్షల పెన్షన్లు తగ్గించారు. 13 పాయింట్ వెరిఫికేషన్ తాము చేయడం లేదని స్పష్టం చేశారు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించామనేది అసత్యమన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షా ఎనభై వేల మంది చనిపోయారని తెలిపారు. 14 వేల పెన్షన్లు తొలగించిన వారిలో శాశ్వత వలసదారులే అధికంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకి పెన్షన్లు ఇచ్చారన్నారు. హెల్త్ పెన్షన్‌కు ఎప్పుడైనా అర్జీ పెట్టుకోవచ్చని తెలిపారు. కడప జిల్లాలో 3000పైగా దివ్యాంగుల పెన్షన్లున్నాయన్నారు. కలెక్టర్ వెరిఫై చేస్తే కేవలం 1300 మంది మాత్రమే అర్హులని తేలిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు.

ఆడబిడ్డ నిధి పథకంపై

ఇక ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారంటూ వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ప్రశ్నించారు. 18- 60 ఏళ్ళ మధ్యనున్న మహిళలకు నెలకి 1500 ఇస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పటి వరకూ ఎంత మంది లబ్దిదారులు ఉన్నారో గుర్తించారా అని అడిగారు. ఎంత నిధులు అవసరం అవుతాయో లెక్కగట్టారా అని ప్రశ్నించారు. మంత్రి వర్గ ఉపసంఘం కాని అధికారుల కమీటీగాని వేశారా అని ప్రభుత్వాన్ని అడిగారు. దాదాపు కోటి మందికిపైగా లబ్దిదారులు ఉన్నారని.. ఏడాదికి 32000 వేల కోట్ల నిధులు అవసరం అవుతాయని అన్నారు.

తప్పకుండా అమలు చేస్తామన్న మంత్రి

ఆడబిడ్డ నిధి బడ్జెట్ కోసం ప్రణాళికాబద్ధంగా వెళుతున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి కొంత సమయం కావాలని.. ఆడబిడ్డ నిధి పథకం కచ్చితంగా అమలు చేస్తాంమని మండలిలో మంత్రి స్పష్టం చేశారు.

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శుక్రవారం.14.03.2025

# విద్యుత్ సంస్కరణలకు ఆదిమూలం నేనే చంద్రబాబు

## విద్యుత్ రంగంలో మార్పులకు 1998 లోనే శ్రీకారం
## దాని ఫలితమే నాణ్యమైన,కోతలు లేని విద్యుత్ ఉత్పత్తి
## ఇంధన శాఖ చర్చలో చంద్రబాబు వెల్లడి..

అమరావతి, పలనాడు జ్యోతి : విద్యుత్ రంగంలో తొలి సంస్కరణలు తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వమేనని సీఎం చంద్రబాబు అన్నారు. శాసనసభ లో నేడు ఇంధన శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, “1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. డిస్ట్రిబ్యూషన్, జనరేషన్, ట్రాన్స్మిషన్గా విభజించాం. ఎనర్జీ ఆడిటింగ్ తీసుకొచ్చాం. కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశాం. ఆనాడు తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలను చూసి సంతోషించాం. వ్యవసాయానికి యూనిటు వసూలు చేసే పరిస్థితి నుంచి శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకుంది టిడిపి ప్రభుత్వమే. 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉండేది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దాన్ని సవాల్గా తీసుకున్నాను. 2014 డిసెంబర్కు ఎక్కడా కరెంట్ కొరత లేకుండా చేసి.. జనవరి 2018 నాటికి మిగులు విద్యుత్ సాధించిన రాష్ట్రంగా మార్చానని వెల్లడించారు. ఇప్పుడు గర్వంగా చెబుతున్నా.. 9 గంటలు వ్యవసాయానికి కరెంట్ ఇస్తున్నాం. నేను 1995లో మొదటిసారి సీఎం అయ్యేసరికి 10 నుంచి 15 గంటల పాటు కరెంట్ కోతలుండేవి. పరిపాలన ఎలా ఉండాలో ఆలోచించా.. అందుకు అనుగుణంగా ప్రణాళికలతో ముందుకెళ్లా. మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ తీసుకొచ్చాం. ప్రపంచం మొత్తం అధ్యయనం చేశా.. ప్రపంచ బ్యాంకు జీతగాడు అని నాపై విమర్శలు చేశారు” అని చంద్రబాబు అన్నారు.



పాస్ పుస్తకాల చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం

ఏపీ భూ హక్కులు, పట్టాదారు పాస్ పుస్తకాల చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.. అప్పిలేట్ అథారిటీని జిల్లా రెవెన్యూ అధికారుల నుంచి ఆర్డీవోలకు మారుస్తూ చట్టసవరణ చేశారు చట్టసవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టారు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టారు.. స్వల్ప చర్చ అనంతరం ఈ బిల్లును సభ ఆమోదించింది.

# బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులకు ఎదురు దెబ్బ

బీజాపూర్,పలనాడు జ్యోతి : మావోయిజానికి కాలం చెల్లిపోయింది. ప్రజల మంచి కోసం మొదలైన మావోయిజం తర్వాతి కాలంలో నరరూప రాక్షసులకు కేరాఫ్ అడ్రస్గా మారింది. ఇందుకు దినేష్ మోదియమ్ అనే మావోయిస్టు జీవితమే ఓ ప్రత్యక్ష ఉదాహరణ. దినేష్ లొంగిపోవడానికి ముందు వరకు 100కుపైగా మందిని చంపేశాడు. ఇతగాడు ప్రజా రక్షణకు పెద్ద అడ్డంకిగా మారాడు. 2005 నుంచి దినేష్ అరాచకాలు మొదలయ్యాయి. డబ్బుల కోసం ట్రక్ డ్రైవర్లను, కాంట్రాక్టర్లను, సాధారణ ప్రజలను బెదిరించేవాడు. డబ్బులు ఇవ్వకపోతే దారుణంగా హింసించే వాడు. అంతటితో అతడి అరాచకాలు ఆగలేదు. తనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని చంపేసేవాడు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసేవాడు. బీజాపూర్ అడ్డాగా అతడి దారుణాలు సాగేవి. తక్కువ కాలంలోనే దళానికి నాయకుడిగా మారాడు. ఎంతో మంది ప్రజల, పోలీసుల ప్రాణాల్ని బలితీసుకున్న గంగలూర్ కమిటీకి దినేష్ సెక్రెటరీగా పని చేశాడు.

ఈ దళం ఎంత దారుణమైనదంటే.. సొంత దళానికి చెందిన వారిని కూడా అతి కిరాతకంగా చంపేసిన చరిత్ర ఉంది. దినేష్ కొన్నేళ్ల క్రితం అదే దళంలో సభ్యురాలిగా ఉన్న కళా తాటిని పెళ్లి చేసుకున్నాడు. వీరికి పిల్లలు కూడా ఉన్నారు. పిల్లలు పెరిగి పెద్ద వారయ్యే కొద్దీ దినేష్లో భయం పెరుగుతూ వచ్చింది. దళంలో ఉంటే తనతో పాటు తన కుటుంబానికి కూడా ఎప్పటికైనా మరణం తప్పదని భావించాడు. అందుకే లొంగిపోవడానికి నిశ్చయించుకున్నాడు. 10 రోజుల క్రితం కుటుంబంతో కలిసి పోలీసులకు లొంగిపోయాడు. దళం ఒత్తిడి మేరకే తాను అన్ని నేరాలు చేశానని అతడు పోలీసులకు చెప్పాడు. ఇక, బీజాపూర్ ప్రాంతంలోని మావోయిస్టులు కంటిమీద కునుకు లేకుండా అల్లాడిపోతున్నారు. దినేష్ దారిలోనే మొత్తం 17 మంది పోలీసులకు లొంగిపోయారు. ఇక్కడే ఓ ట్విస్ట్ బయటకు వచ్చింది. మావోయిస్ట్ సబ్ డివిజినల్ జోన్ ఓ ప్రకటనను విడుదల చేసింది. దినేష్, అతడి




భార్య దళానికి సంబంధించిన డబ్బు తీసుకుని పారిపోయారని, పోలీసుల ఎదుట లొంగిపోయారని ఆ ప్రకటనలో పేర్కొంది.

పెల్లుబికిన ప్రజా వ్యతిరేకత..

దినేష్ లొంగిపోవడాన్ని గంగలూరు ప్రాంత ప్రజలు సహించలేకపోతున్నారు. మంగళవారం అతడికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో జనం ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. దినేష్ 200లకుపైగా మందిని అతి క్రూరంగా చంపేశాడని వారు వాపోయారు. ఆడవాళ్లను, పిల్లలను కూడా వదల్లేదంటూ కన్నీళ్ల పెట్టుకున్నారు. ఎంతో మంది ఇళ్లను కూల్చేశాడని, జనం ఊరు విడిచిపారిపోయేలా చేశాడని మండిపడ్డారు. అతడి కారణంగా 152 గ్రామాలు వెనుకబడిపోయాయంటూ బాధపడ్డారు. అలాంటి వాడికి ప్రభుత్వం పునరావాసం కల్పించకూడదని అన్నారు. అతడ్ని వీలైనంత త్వరగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు.

# ఆత్మగౌరవమే మా ప్రాణం.. హక్కులను హరిస్తే ఊరుకోం

చెన్నై,పలనాడు జ్యోతి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ విద్యావిధానం ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచేది కాదని, అది పూర్తిగా కాషాయ విద్యావిధానమని, అందుకే దానిని రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మరోమారు సుస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం పేరుతో త్రిభాషా విద్యావిధానాన్ని, నిర్బంధ హిందీ అమలు చేయడానికి, పునర్విభజన సాకుగా లోక్సభ స్థానాలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ రాష్ట్రమంతటా బుధవారం నిరసన సభలు జరిగాయి. తిరువళ్లూరు జిల్లా తిరుపాచ్చూరు కేపీఎస్ క్రికెట్ అకాడమీ మైదానంలో జరిగిన నిరసన సభలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయినుండే నిరుపేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా, కులవృత్తులను ప్రోత్సహించేలా, దేశమంతటా హిందీ భాషకు పట్టం కట్టేలా ఉండటం వల్లే జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ కాషాయ విద్యావిధానాన్ని అమలు చేయకపోతే నిధులివ్వమంటూ కేంద్రంలోని బీజేపీ పాలకులు బెదరిస్తున్నారని, విద్యా శాఖ మంత్రి తమిళ ఎంపీలను, తమిళులను అనాగరికులంటూ విమర్శించి తన స్థాయిని దిగజార్చుకున్నారని, డీఎంకే ఎంపీల తీవ్ర నిరసనల కారణంగా అప్పటికప్పుడు ఆ మంత్రి తన మాటను ఉపసంహరించుకున్నారని చెప్పారు. తమిళులు ఎన్నో దశాబ్దాలుగా నాగరికులుగానే వ్యవహరిస్తున్నారని, వారికి ఆత్మగౌరవం ఎక్కువని, కేంద్రానికి ఎప్పుడూ బానిసలు వ్యవహరించరన్నారు. మదురై ఎయిమ్స్కు శంకుస్థాపన చేసి ఏడేళ్లయినా ఓ ఇటుక కూడా వేయకుండా ఉండటమే నాగరికమా? రాష్ట్రంలో తుఫాను, వర్షబాధితులను ఆదుకోవటానికి రెండేళ్లుగా నిధులివ్వకపోవడం నాగరికమా? హిందీభాషను నిర్బంధం చేయకపోతే నిధులిచ్చే ప్రసక్తేలేదంటూ రాష్ట్రాన్ని బెదరించడం నాగరికమా? పదేళ్లుగా తమ అడుగులకు మడుగులొత్తని రాష్ట్రాలపై కక్షసాధింపు చర్యలు పాల్పడటమే నాగరికమా? అంటూ స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్రమోదీ బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలను బెదిరించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఉభయసభల్లో డీఎంకే సభ్యులు పాలకుల అవినీతి, అరాచకాలను ఎండగడుతుండటం చూసి భయపడటం వల్లే లోక్సభ స్థానాలను తగ్గించేందుకు కేంద్రంలోని బీజేపీ పాలకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, ఆ ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయడానికే దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయదలిచానని చెప్పారు. ఈ సభలో మంత్రి ఆవడి ఎస్ఎం నాజర్, డీఎంకే తిరువళ్లూరు తూర్పు జిల్లా శాఖ ఇన్చార్జి ఎంఎస్?కే రమేష్?రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం..

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. టీడీపీ నుంచి ఎమ్మెల్సీగా నామినేషన్లు వేసిన వారిలో కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు ఏకగ్రీవం అయ్యారు. అలాగే.. బీజేపీ నుంచి సోము వీర్రాజు, జనసేన నుంచి నాగబాబు కూడా ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐదు స్థానాలకు ఐదుగురు అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు వేయడంతో ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కాగా.. మార్చి 10న నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.. అంతకు ముందే జనసేన పార్టీ అభ్యర్థి నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు.

ఏకగ్రీవం అయిన ఎమ్మెల్సీలు:
కొణిదెల నాగబాబు (జనసేన)
బీద రవిచంద్ర యాదవ్ (టీడీపీ)
బీటీ నాయుడు (టీడీపీ)



కావలి గ్రీష్మ (టీడీపీ)
సోము వీర్రాజు (బీజేపీ)

# త్వరలో పీపీపీ విధానంలో రూ.500కోట్లతో తిరుపతి మోడల్ బస్ స్టేషన్

## కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి

తిరుపతి, పలనాడు జ్యోతి : తిరుపతిలో రూ.500కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన ఇంటర్ మోడల్ బస్ స్టేషన్ (ప్యాసింజర్ ట్రాన్స్పోర్ట్ టెర్మినల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) పనులను త్వరలో పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) విధానంలో చేపట్టనున్నట్టు కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ప్రతిపాదిత మోడల్ బస్ స్టేషన్ తాజా స్థితిపై తిరుపతి లోక్ సభ సభ్యుడు మద్దిల గురుమూర్తి పార్లమెంట్ లో వివరణ కోరారు. అందుకు స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ తిరుపతి ఇంటర్–మోడల్ బస్ స్టేషన్ ప్రాజెక్టుకు సంబంధించి బేస్ మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ డిజైన్ను సంబంధిత వర్గాల సూచనలతో మెరుగు పరిచే పనులు జరుగుతున్నాయన్నారు. ప్రయాణికుల రవాణా సౌకర్యం, భద్రత, వేగవంతమైన రాకపోకలకు అనుగుణంగా మార్గదర్శకాలను ఖరారు చేస్తున్నారని పేర్కొన్నారు. డిజైన్ సిద్ధమైన వెంటనే పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్ ద్వారా నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో కలసి ప్రాజెక్ట్ అమలు చేయనుందని తెలిపారు. ఏడాది క్రితం ఎంపీ గురుమూర్తి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన విషయం విదితమే.

# పాక్ పాపం వెంటాడే శాపం...




పాకిస్థాన్,పలనాడు జ్యోతి : బలూచిస్థాన్ ఆర్మీ.. చైనా, పాక్ దేశాలకు నిద్రలేకుండా చేస్తున్న పేరు ఇది. చంపడం, చావడం మాత్రమే తెలిసిన సైన్యం ఇది. హక్కుల కోసం అంటూ యుద్ధం మొదలుపెట్టిన బలూచ్ ఆర్మీ.. రక్తపాతం సృష్టిస్తోంది. పాక్లో రైలును హైజాక్ చేసి వంద మందికిపైగా ప్రయాణికులను బందీలుగా చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. అసలు ఎవరీ బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఫైటర్లు. ఎందుకు రైలును హైజాక్ చేశారు. అసలు వాళ్ల డిమాండ్లు ఏంటి. పాక్ ప్రభుత్వంతో దశాబ్దాలుగా ఎందుకు పోరాటం చేస్తున్నారు.. చైనా పేరు చెప్తే ఎందుకు కోపంతో ఊగిపోతున్నారు..

చేసిన పాపాలు.. పాకిస్తాన్ను వెంటాడుతున్నాయ్. బలం ఉంది కదా అని అడ్డగోలు వేషాలు వేస్తే.. మొదలయ్యే తిరుగుబాటు ఎంతటి తలపోటే అర్థం అవుతోంది. బలూచ్ ఆర్మీనే దానికి బెస్ట్ ఎగ్జాంపుల్. పాక్లో ప్రస్తుతం అంతర్యుద్ధం తీవ్రంగా మారింది. బలూచిస్తాన్కు స్వాతంత్ర్యం కోసం.. బలోచ్ లిబరేషన్ ఆర్మీలాంటి వేర్పాటువాద సంస్థలు.. దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నాయ్. పాక్ ప్రభుత్వంపై, సైన్యంతో ఎప్పటికప్పుడూ బలోచ్ లిబరేషన్ ఆర్మీ దాడులు చేస్తూ.. ఉనికిని చాటుతూనే ఉంది. ఐతే ఇప్పుడు రైలు హైజాక్ ఘటనతో.. ప్రపంచం అంతా అవాక్కయింది. 4వందల మందితో క్వెట్టా నుంచి పెషావర్కు వెళ్తున్న జాఫర్ ఎక్స్ప్రెస్ రైలుపై దాడి చేసిన బీఎల్ఏ ఫైటర్లు.. 100 మందికిపైగా ప్రయాణికులను బందీలుగా పట్టుకున్నారు. రైలు హైజాక్ ఘటన పాక్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టిస్తోంది. తమపై పాక్ ప్రభుత్వం గానీ.. ఆర్మీ గానీ చర్యకు దిగితే.. బందీలను చంపేస్తామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ వార్నింగ్ ఇచ్చింది.

వీళ్ల లక్ష్యం ఏంటి..

పాక్తో పాటు చైనాకు కూడా చుక్కలు చూపిస్తోంది బలూచ్ ఆర్మీ. ట్రైన్ హైజాక్ ఘటనతో.. బలూచ్ ఆర్మీ వ్యవహారంపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఏంటీ ఆర్మీ.. వీళ్ల లక్ష్యం ఏంటి.. ఇంతటి మారణహోమం ఎందుకు క్రియేట్ చేస్తున్నారు.. అసలు చైనాతో సంబంధించి ఏంటి.. అసలు వీళ్ల డిమాండ్లు ఏంటనే ప్రశ్నలు తెరమీదకు వస్తున్నాయ్. 1947లో భారత్కు స్వాతంత్ర్యం లభించాక.. పాకిస్థాన్ వేరుగా విడిపోయింది. అప్పుడు పాకిస్థాన్లో బలోచిస్థాన్ స్వతంత్ర్య రాజ్యంగా ఉండేది. 1948లో బలూచిస్థాన్ను పాకిస్థాన్ బలవంతంగా స్వాధీనం చేసుకుంది. దీంతో అప్పటినుంచి బలూచిస్తాన్ జనాలు.. తమ రాజకీయ, సాంస్కృతిక గుర్తింపు కోసం పోరాడుతూనే ఉన్నారు. 1970లో బలూచ్ జనాలు.. పాక్ నుంచి విడిపోయేందుకు చాలాసార్లు యత్నించారు. పాకిస్థాన్ సైనిక చర్య ప్రారంభించి బలూచ్ జనాల పోరాటాన్ని అణిచివేసింది. దీంతో పలు గ్రూపులు తిరుగుబాటు మార్గాన్ని ఎంచుకున్నాయ్. అలా ఏర్పడిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.

మజీద్ బ్రిగేడ్ పేరుతో సూసైడల్ స్క్వాడ్..

నిజానికి దేశ విభజన సమయంలో.. బలూచిస్తాన్లోని అతిపెద్ద రాచరిక రాష్ట్రమైన ఖాన్ ఆఫ్ కలాత్.. భారత్లో చేరాలని కోరుకుంది. ఐతే జిన్నా ఒత్తిడి తీసుకువచ్చారని.. కలాత్, మక్రాన్తోపాటు బలూచిస్తాన్లోని లస్బేలా, ఖరన్ పాక్లో బలవంతంగా చేర్చుకున్నారన్నది అక్కడి జనాల ఆరోపణ. నిజానికి ఇప్పటి రక్తపాతానికి 75ఏళ్ల కిందే బీజం పడింది. పాకిస్తాన్లో బలూచ్ చేరిన వెంటనే తిరుగుబాటు ప్రారంభమైంది. 1948, 1958–59, 1962–63, 1973–77 మధ్య తిరుగుబాట్లు జరిగాయ్. ఐతే 1973లో అప్పటి పాక్ ప్రధాని జుల్ఫికల్ అలీ భుట్టో.. బలూచిస్తాన్ ప్రాంతీయ ప్రభుత్వాన్ని రద్దు చేసి, సైనిక చర్యకు ఆదేశించాడు. బలూచ్ ఆర్మీ పోరాటం చేస్తోంది.. స్వాతంత్ర్యం కోసం ! బలూచిస్థాన్ అనేది.. నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఫ్గానిస్థాన్లో వ్యాపించి ఉంది. ఐతే పాకిస్థాన్ నుంచి విడిపోయి బలూచిస్థాన్ ప్రత్యేక ప్రాంతంగా ఏర్పడాలని.. తమకు స్వయం నిర్ణయాధికారం ఉండాలని డిమాండ్ చేస్తోంది. 2వేల సంవత్సరంలో ఏర్పాటయిన బలూచిస్తాన్ ఆర్మీని.. పాకిస్తాన్, అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయ్. 2011 నుంచి బలూచ్ ఆర్మీ యాక్టివ్ అయింది. మజీద్ బ్రిగేడ్ పేరుతో సూసైడల్ స్క్వాడ్ క్రియేట్ చేసి పాక్ వెన్నులో వణుకు పుట్టిస్తోందీ ఆర్మీ.

పాకిస్తాన్ విస్తీర్ణంలో బలూచిస్తాన్ 44శాతం..

విస్తీర్ణంపరంగా పెద్ద ప్రావిన్స్ అయిన బలూచిస్తాన్.. అతి తక్కువ జనాభా ఉన్న రాష్ట్రంగా మిగిలి పోయింది. మొత్తం పాకిస్తాన్ విస్తీర్ణంలో బలూచిస్తాన్ విస్తీర్ణం 44శాతం ఉంటుంది. బలూచిస్తాన్లో చమురు, ఖనిజ సంపదను పాక్ సర్కార్ అక్రమంగా దోచుకుంటోందని బి ఎల్ ఎ ఆరోపిస్తోంది. బలూచ్ జనాలు జాతి వివక్షను ఎదుర్కొంటున్నారని బలూచ్ ఆర్మీ ఆరోపిస్తోంది. ఇక అటు పాక్కు తోడు చైనా కూడా రంగంలోకి దిగడంతో.. బి ఎల్ ఎ మరింత కోపంతో రగిలిపోతోంది. పాక్కు వ్యూహాత్మక మిత్రదేశంగా ఉన్న చైనా.. బలూచిస్తాన్ ప్రావిన్స్లోనే సీపెక్.. అంటే చైనా పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ను అభివృద్ధి చేస్తోంది. దీంతో బలూచ్ ఆర్మీ మరింత దూకుడు పెంచింది. చైనా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, చైనా ఇంజినీర్ల మీద చాలాసార్లు దాడులు చేసింది. పాకిస్తాన్ సైనిక జనరల్స్, ప్రభుత్వంలోని ఉన్నతవర్గాలు.. వారి విలాసాల కోసం బలూచిస్తాన్లోని సహజ వనరులను దోచుకుంటున్నారని.. అవి తమ దేశానివేనని ట్రైన్ హైజాక్ ఘటన తర్వాత.. బి ఎల్ ఎ ప్రకటించింది. విదేశీ పెట్టుబడిదారులు.. బలూచిస్తాన్ వనరుల దోపిడీలో పాల్గొనవద్దని హెచ్చరికలు జారీ చేసింది.

2011 నుంచి 10వేల మందికి పైగా జనాలు మాయం..

బలూచ్ తిరుగుబాటును పాకిస్థాన్ అణిచివేసే ప్రయత్నాలు చేస్తుండడంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయ్. బలూచ్ పౌరులను కిడ్నాప్ చేసి మళ్లీ వారి జాడ లేకుండా.. స్థానిక ప్రభుత్వ నిఘా సంస్థలు చేస్తున్న కుట్రలు చేస్తున్నాయనే నివేదికలు బయటకు వచ్చాయ్. 2011 నుంచి దాదాపు 10వేల మందికి పైగా జనాలు కనిపించకుండా పోయారు. ఇలాంటి పరిణామాల మధ్య.. బలూచ్ ఆర్మీ మరింత దూకుడు చూపిస్తోంది. చైనా ప్రాజెక్టలపై బలూచ్ ఆర్మీ మరింత రగిలిపోతోంది. ఆ మధ్య పాక్, చైనా మధ్య స్నేహానికి బీటలు పారినట్లు కనిపించింది. బలూచ్ ఆర్మీని కంట్రోల్ చేయకపోతే.. పెట్టబడులు వెనక్కి తీసుకునే అవకాశం కూడా ఉందన్నట్లు చైనా పరోక్షంగా సంకేతాలు పంపించింది అంటే.. బి ఎల్ ఎ ఏ రేంజ్లో దెబ్బతీస్తుందో అర్థం చేసుకోవచ్చు.

బలూచిస్తాన్ అంటే బంగారు బాతు

బలూచిస్తాన్ అనేక వనరులకు నిలయం. లిథియం, గ్యాస్, చమురు, రాగి, బంగారు నిక్షేపాలు ఉన్నాయ్. వీటిని సొంతం చేసుకునేందుకు పాక్ ప్రభుత్వంతో పాటు చైనా ప్రయత్నిస్తోంది. దీనికోసం అక్కడి జనాల హక్కులను పట్టించుకోవడం లేదు. ఇక బలూచిస్తాన్లో గ్వాదర్ పోర్టుని చైనానే నిర్మిస్తోంది. జిన్జియాంగ్ ప్రావిన్సుని, గ్వాదర్ పోర్టుని కలుపుతూ రోడ్డు మార్గాన్ని నిర్మిస్తోంది చైనా. తమ వనరులని చైనా కొల్లగొడుతుందనే భావన బలూచ్ జనాల్లో మొదలైంది. దీంతో వారు డ్రాగన్ కంట్రీపై వరుస దాడులు చేస్తున్నారు. ప్రాజెక్ట్ మీద.. ప్రాజెక్టులో పనిచేసే అధికారుల మీద వరుస దాడులకు దిగుతోంది అందుకే ! ప్రపంచంతో వాణిజ్య సంబంధాల కోసం.. మలక్కా జల సంధిపై చైనా ఆధారపడుతోంది. ఐతే ఎప్పుడైనా ఉద్రిక్తతలు పెరిగితే.. ఈ మార్గంలో చైనా నౌకల్ని దిగ్బంధించే అవకాశం భారత్కు ఉంటుంది. దీన్ని అడ్డుకోవడానికి గ్వాదర్ పోర్టుని నిర్మిస్తోంది చైనా.

20వేల మందికి పైగా నిర్బంధించారని ఆరోపణలు..

బలూచిస్తాన్కు బంగారు బాతులాంటి గ్వాదర్ డీప్ సీ పోర్టును కూడా.. చైనా చేతిలో పెట్టడం తిరుగుబాటును తీవ్రం చేసింది. హత్యలే కాకుండా.. కొన్ని పోలీస్ స్టేషన్లను కూడా బలూచ్ ఉగ్రవాద సంస్థలు లక్ష్యంగా చేసుకున్నాయ్. జాతీయ రహదారులను దిగ్బంధనం చేశాయ్. రైల్వేలైన్లను పేల్చి వేశాయ్. తమ వనరులను పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ దోచుకుంటోందని.. తమకు న్యాయం జరగడం లేదని బలూచిస్తాన్ జనాల వాదన. దీనికి తోడు పాక్ ఆర్మీ దారుణాలకు లెక్కే లేదు. ఈ ప్రావిన్స్లో 20వేల మందికి పైగా పురుషులు, మహిళలు, పిల్లలను చట్టవిరుద్ధంగా నిర్బంధించారని సైన్యంపై ఆరోపణలు ఉన్నాయ్. మహిళలపై అత్యాచారం చేసి చంపేవారు. ప్రభుత్వానికి ఎదురుతిరిగిన వారిని కిడ్నాప్ చేసి చంపేసేవాళ్లు. గోర్లు పీకేసిన, తలలో రంధ్రాలు ఉన్న డెడ్బాడీలు దొరికాయంటే.. బలూచిస్తాన్లో పాక్ ప్రభుత్వం ఏ స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘన చేస్తుందో అర్థం చేసుకోవచ్చు.

బెలూచీలు, పష్తూన్ జనాల మధ్య విభేదాలు..

బలూచిస్తాన్పై పట్టు నిలుపుకునేందుకు.. పాక్ సర్కార్ చేయని దగుల్బాజీ పని లేదు. అక్కడ ఉంటే బెలూచీలు, పష్తూన్ జనాల మధ్య విభేదాలు రాజేస్తూ.. దూకుడుకు అడ్డు కట్ట వేసే ప్రయత్నం చేసినా.. ఏదీ సక్సెస్ కాలేదు. తమ దేశం.. తమ హక్కులు అనే నినాదందో.. బలూచ్ ఆర్మీ దాడులు ముమ్మరం చేసింది. మోడ్రన్ వార్ఫేర్లోనూ వాళ్లు ప్రావీణ్యం సాధించినట్లు కనిపిస్తోంది. దీంతో పాక్ సర్కార్, ఆర్మీ చుక్కలు చూస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్తాన్ నుంచి బలూచిస్తాన్ చేజారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయ్. నిజానికి ప్రస్తుతం బలూచిస్తాన్లోని.. క్వెట్టా, తర్బుత్లాంటి కొన్ని ప్రాంతాల్లోనే పాక్ ప్రభుత్వ ఆధిపత్యం ఉంది. మిగిలిన ప్రాంతాల్లో తిరుగుబాటుదారులదే పైచేయిగా ఉంది. ఓ వైపు బలూచ్ ఆర్మీ చుక్కలు చూపిస్తుంటే.. పశ్చిమ ప్రాంతంలోనే తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్తాన్ సంస్థ కూడా.. పాక్ సైన్యాన్ని ముప్పుతిప్పలు పెడుతోంది.

మూడు ముక్కలు కానున్న పాక్..

పాకిస్తాన్ జాతిపితగా పిలిచే మహ్మద్ అలీ జిన్నా బలూచిస్తాన్కి చేసిన నమ్మక ద్రోహంతో ఆ ప్రాంతం కొన్ని దశాబ్దాలుగా రగులుతూనే ఉంది. పాక్ నుంచి విముక్తి, తమ వనరులపై హక్కుల కోసం బలూచ్ జనాలు తిరుగుబాట్లు చేస్తూనే ఉన్నారు. అయినా సైన్యం సాయంతో.. కుట్రలు చేస్తూ పాక్ ప్రభుత్వం ఈ తిరుగుబాటుని అణచివేస్తూనే ఉంది. ఐతే ఇప్పుడు బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. పాక్ రైల్వేకి చెందిన రైలును హైజాక్ చేయడం సంచలనంగా మారింది. ఓ వైపు బలూచ్ ఆర్మీ దాడులు.. మరోవైపు ఖైబర్ పంక్తుక్వాలో తెహ్రీక్ ఏ తాలిబన్ సంస్థ దూకుడు.. మరోవైపు వెంటాడుతున్న ఆర్థిక కష్టాలు.. ఇలాంటి పరిణామాల మధ్య పాకిస్తాన్ మూడు ముక్కలు కావడానికి పెద్ద సమయం పట్టకపోవచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.

# వాయిదా.. సునీతా విలియమ్స్ రాక ఆలస్యం

ఫ్లోరిడా :పలనాడు జ్యోతి: మూడోసారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్లను భూమిపైకి తిరిగి తీసుకొచ్చేందుకు నాసా–స్పేస్ఎక్స్లు ప్రయోగించిన క్రూ 10 మిషన్ వాయిదా పడింది. సాంకేతిక సమస్య తలెత్తడంతో అమెరికాలోని ఫ్లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10 మిషన్ ప్రయోగం నిలిచిపోయింది.హైడ్రాలిక్ సిస్టమ్లో సమస్య ఉత్పన్నం కావడంతో దీన్ని ఆపేసినట్లు నాసా పేర్కొంది. సమస్యను పరిష్కరించి ఈ వారంలో మరో ప్రయోగం చేయనున్నట్లు తెలిపింది. దీంతో వ్యోమగాముల రాక మరికొన్ని రోజులు ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. కాగా సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్లు దాదాపు తొమ్మిది నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.



RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం.14.03.2025

# అమరావతి ఆరు డొంకాల రోడ్డు సమీపంలో గుర్తుతెలియని మృతదేహం.



అమరావతి పలనాడు జ్యోతి అమరావతి: గుర్తు తెలియని మగ వ్యక్తి సత్తెనపల్లి రోడ్డులో గల ఆరు డొంకల బాయి సమీపంలో మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు తెలిపారు.వయసు సుమారు 45 సంవత్సరాలు,రంగు ఎరుపు, ఎత్తు 5.7 అడుగులు, మెడలో నల్లపూసల దండ ఉన్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. పై వ్యక్తిని గుర్తుపట్టిన యెడల అమరావతి పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ కోరారు . అమరావతి సీఐ-9440796217 అమరావతి ఎస్ఐ-8555960221 తెలపాలన్నారు.

# మానవతా ఆధ్వర్యంలో కంప్యూటర్ వితరణ



పలనాడు జ్యోతి :పశ్చిమగోదావరి జిల్లా: తణుకు: మార్చి 13: తణుకు మానవత సంస్థ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ కు చెందిన అమెరికన్ టెలి ఫోన్ అండ్ టెలి కమ్యూనికేషన్ సర్వీసెస్ ఇం డియా ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో హెచ్ సి కం ప్యూటర్ సిస్టమ్ ను తణుకుకు చెందిన ఎంబీఏ విద్యార్థిని చింతకాయల హేమ ప్రియాంకకు అం దజేసినట్లు మానవత రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కోడూరి రాధా పుష్పవతి తెలిపారు. సంస్థలో ఇం జనీర్లుగా విధులు నిర్వర్తిస్తున్న కోడూరి నాగగో పాల శ్రీనివాసరావు, పిసిని సత్యనారాయణ ఆధ్వర్యంలో కంప్యూటర్ తణుకు చేరిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నామని అన్నారు. ఇప్పటివరకు తణుకు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న వారికి 8 కంప్యూటర్లు అందజేసి నట్లు వివరించారు. బుధవారం తణుకు రోటరీ క్లబ్లో మానవత సంస్థ అధ్యక్షురాలు కతారి శార దాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కంప్యూటర్ ను అందజేసినట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో జిల్లా శ్యాంతి ర్యాలీ కమిటీ చైర్మన్ గమిని రాంబాబు, కార్యదర్శి బొల్లం రామ కాశి, కోశాధికారి అక్కెన కాశీ విశ్వనాథం, విశిష్ట దాత చిట్టూరి సుజాత, తణుకు మండలం అభివృద్ధి కమిటీ చైర్మన్ కటారి కాశీ విశ్వనాథరాజు, పూర్వపు అధ్యక్షులు ఆలపాటి సుబ్బారావు, మానవతా సభ్యులు దాట్ల సత్యనారాయణ రాజు, సంకు మనోరమ, ఆకళ్ళ సుబ్రహ్మణ్యం, సభ్యులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ స్కూళ్లకు కొత్త యూనిఫామ్



నెల్లూరు( పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వచ్చే విద్యా సంవత్సరం (2025) ఆరంభం (జూన్ 12) నుంచి స్కూల్ యూనిఫామ్స్ మారనున్నాయి. కొత్త యూనిఫామ్స్ కు మంత్రి లోకేశ్ ఆమోదం తెలిపారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన రంగులు, గుర్తులు లేకుండా రూపొందించిన ఈ దుస్తులు చూడముచ్చటగా ఉన్నాయని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లో భాగంగా స్టూడెంట్లకు యూనిఫామ్, బ్యాగు, బెల్ట్ ప్రభుత్వం ఉచితంగా అందించనుంది.

# పి -4 సర్వే లో నూరు శాతం సాధించిన మొగళ్ళ మూ రు సిబ్బందిని అభినందించిన ఎంపిడిఓ బి కృష్ణ మోహన్



అల్లవరం 13.03.2025 పల్నాడు జ్యోతి న్యూస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి -4 సర్వే లో మొగళ్ల మూరు సచివాలయం సిబ్బంది 12 వ తేదీ కే 808 కి 808 పూర్తి చేసి డివిజన్ లోన్ 100శాతం సాధించిన సచివాలయం గా నిలిచారు కష్ట పడి సాధించిన సెక్రటరీ కనకమ్మ , డి ఎ చంద్ర శేఖర్, ఇతర సిబ్బందిని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఈ రోజు ఎంపిడిఓ కార్యాలయంలో చిరు కానుకలతో సత్కరించారు అమలాపురం డి ఎల్ డి ఓ ఎస్ టీ వీ రాజేశ్వర రావు కూడా అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఓ బి లక్ష్మ ణ రావు, సిబ్బంది పాల్గొన్నారు

# మహిళలకు టైలరింగ్ లో శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి ఎంపీడీవో



విడవలూరు విడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కొరకు బీసీ, కాపు,ఈబిసి ,కమ్మ ,రెడ్డి ఆర్యవైశ్య ,క్షత్రియ మరియు బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన మహిళలకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి,తెల్ల రేషన్ కార్డు ,ఆదాయ, కుల ధ్రువీకరణ మరియు ఆధార్ కార్డు కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అర్హత కలిగి ఉంటారు.శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేటప్పుడు 45 రోజులు- 8 గంటలు లేదా 60 రోజులు- 6 గంటలు లేదా 90 రోజులు-4గంటలు శిక్షణ కాలాన్ని ఎంపిక చేసుకొనవలెను. ఎంపిక చేయబడిన లబ్ధిదారులలో 75% పైగా హాజరు కలిగి పూర్తిస్థాయి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ మరియు కుట్టు మిషన్ ఉచితంగా అందజేయబడును. ఆసక్తి కలిగిన విడవలూరుమండలంలోని మహిళలు స్థానిక సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకొనవలసినదిగా విడవలూరు ఎంపీడీవో కోరడమైనది

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి



కొడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజక వర్గం కొడవలూరు మండలం గండవరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమీరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఈ సందర్భంగా డైరెక్టర్ పట్టాభి రైతులతో మాట్లాడుతూ అక్కడ వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ గ్రేడ్ ఏ రకం పుట్టి 19720/- నిర్ణయించబడినదని కొనుగోలు చేసిన 24 గంటల్లోపే అకౌంట్లోకి డబ్బు జమవుతుందని తెలిపారు. అలాగే రైతులు రైతు సేవ కేంద్రానికి వెళ్ళవలసిన అవసరం లేకుండానే ప్రభుత్వ0 యొక్క వాట్సాప్ నంబర్ 7337359375 కి మీ వాట్సాప్ నెంబర్ నుండి హాయ్ అని మెసేజ్ పెడితే మీ ధాన్యానికి షెడ్యూలింగ్ మెసేజ్ వస్తుంది. తద్వారా మీరు ధాన్యం అమ్మకానికి సిద్ధమైనట్లు పిపిసికి అందుతుందని తెలియజేశారు. మరియు దాళారులు రైతుల వద్ద మద్దత్తు దరకంటే తక్కువ కొనుగోలు చేయకూడదని హెచ్చరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీనారాయణ మరియు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శైలజ పాల్గొన్నారు..

# వధూవరులకు ఆశీర్వాదం



ఇందుకూరుపేట పలనాడు జ్యోతి మార్చి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొవ్వూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండలం జగదేవిపేట వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఇందుకూరుపేట గ్రామానికి చెందిన పిడూరు సునీల్ కుమార్ రెడ్డి - శ్రీమతి చంద్రసేన కుమార్తె సాయి చైత్ర - మనోజ్ కుమార్ రెడ్డి వివాహాన్ని నెల్లూరు మాగుంట లే అవుట్ అనీల్ గార్డెన్స్ లో నిర్వహించారు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించినారు మాజీ మంత్రివర్యులు వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సతీమణి నల్లపరెడ్డి గీతారెడ్డి పార్టీ మండల కన్వీనర్లు మావులూరు శ్రీనివాసలురెడ్డి డి ఎల్ డి ఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ నేతలు బ్యాటపాటి నరేంద్ర రెడ్డి షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ సిబ్బంది సమస్యలు మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 13 :కాకినాడ వివేకానంద పార్క్ వద్ద రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని ఔట్సోర్సింగ్ పంచాయతీ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది యొక్క సమస్యలను క్షుణ్ణంగా మంత్రి వారికి తెలియజేయడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి మీ సమస్యలను పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటూరు సత్య నారాయణ ,నల్ల సతీష్ ,కోలానాగప్రసాద్ ,వేమన రావు ,గిరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు,

# ప్రపంచ వారసత్వ కట్టడంగా లేపాక్షి, గండికోట, అమరావతి ని గుర్తించాలి కోరిన డాక్టర్ జాస్తి



అమరావతి పలనాడు జ్యోతి అమరావతికి ప్రత్యేక నిధులను విడుదల చేసి అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని భారత ప్రభుత్వ పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ (డిజి) యదుబీర్ సింగ్ రావత్ కు విజ్ఞప్తి చేసిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులు జాతీయ ఉపాధ్యక్షులు, అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) మరియుఅమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్లి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డోసియర్ ను కేంద్ర ప్రభుత్వానికి త్వరగా పంపాలని డోసియర్ కమిటీ స్పీడ్ గా పనిచేసి (లేపాక్షిని గతంలో యునెస్కో తాత్కాలిక జాబితాలో చోటు దక్కింది ) రేపు జూలై 2025 జరగబోయే యునెస్కో వరల్డ్ హెరిటేజ్ కమిటీ ఫైనల్ జాబితాలోకి పంపాలంటే రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి త్వరగా డీటెయిల్ దోసియర్ ను కేంద్ర పురావస్తు శాఖ వరల్డ్ హెరిటేజ్ కు పంపాలని కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ యదుబీర్ సింగ్ రావత్ ఈ మేరకు తనను కలిసిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కు తెలిపారు దిల్లీ లోని తిలకుమార్గ్ లో గల కేంద్ర ప్రభుత్వ భారత పురావస్తు శాఖ కార్యాలయంలో డీజీ యదుభిర్ సింగ్ రావత్ తో ఈరోజు సాయంత్రం 12 వ తారీఖున సమావేశం అయ్యారు ఆంధ్రప్రదేశ్ నుంచి డోసియర్ ను మాకు పంపలేదు అని వరల్డ్ హెరిటేజ్ అధికారులు, డీజీ తెలపడం జరిగింది దోసియర్ ని తొందరగా పంపిస్తే మేము యునెస్కో ఫైనల్ జాబితాలోకి పంపిస్తామని తెలపడం జరిగింది శిల్పకళకు, వర్ణచిత్రాలకు నిలయమైన లేపాక్షి ని యునెస్కో ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు తీసుక రాలేక పోతే ఆంధ్రప్రదేశ్ చారిత్రకంగా పర్యాటకంగా వెనుకబడుతుందని అఖిల భారత పంచాయతీ పరిషద్ (దిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరా0జనేయులు అన్నారు.ఇప్పటి వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర0 లోని 129 పైగా చారిత్రక కట్టడా లలో ఒక్క దానికి కూడా యునెస్కో ఫైనల్ జాబితాలో చోటు దక్కకపోవడం పట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆలోచన చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఆంధ్రప్రదేశ్ లోని అపురూప చారిత్రక కట్టడాలు కు యునెస్కో లో చోటు లేక పోతే ఆంధ్రప్రదేశ్ పర్యటకంగా వెనుకబడి పోతుందని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు పర్యాటక శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష చేసి డో సియర్ కమిటీని వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రతిపాదించాలని విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో ఈ సంవత్సరం కూడా జూలైలో జరగబోయే పోటీలలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికియునెస్కోగుర్తించబోయే ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కదు అని అన్నారు తాత్కాలిక జాబితాలో చోటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అమరావతి, శాలిగుండం, గండికోట, శంకరం,ప్రతిపాదనలను గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపించింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపు మునిరెడ్డి పాల్గొన్నారు

# డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగాలు ఎంపిక.....




కావలి పలనాడు జ్యోతి: స్థానిక డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు చెన్నైకి చెందిన ప్రముఖ అంతర్జాతీయ ఎలక్ట్రానిక్స్ కంపెనీ మదర్ సన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉద్యోగ ఎంపిక నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఈ.సీ.ఈ భాగానికి చెందిన 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా మూడు రౌండ్ల ఎంపిక విధానంలో 12 మంది విద్యార్థినిలు మూడు రౌండ్లను ఎదుర్కొని 2.52 ప్యాకేజీగా ఉద్యోగాలకు ఎంపిక అవ్వటం పట్ల డి.బి ఎస్.ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు గారు ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాల నందు 12 మంది ఈసీఈ విభాగానికి చెందిన అమ్మాయిలు మంచి ప్యాకేజీ తో చెన్నైకి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలు పొందటం గర్వించదగ్గ విషయమని ఇకముందు కూడా ప్రముఖ కంపెనీలను కళాశాలకు ఆహ్వానించి నూరు శాతం ఉద్యోగ కల్పనా ధ్యేయంగా పనిచేస్తామని ప్రతి విద్యార్థి ఉద్యోగులుగా బయటకి వెళ్లే విధంగా చూస్తామని ఆయన తెలియజేస్తూ ఉ ద్యోగులుగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి .వి రావు మాట్లాడుతూ మదర్ సన్ కంపెనీ ప్రతి సంవత్సరం కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులను తమ కంపెనీకి తీసుకోవడానికి అంగీకారం తెలిపిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ జి.సురేష్ , కళాశాల ఏవో జీ.రమేష్ బాబు ఈసీ విభాగ అధిపతి కె.వేణుగోపాల్ , ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊటుకూరు దళితులకు భూమి కొనుగోలు పథకం ద్వారా ఇచ్చిన 90 ఎకరాల భూమిని వెంటనే సర్వే చేసి ఇవ్వాలి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి




విడవలూరు( పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం ఊటుకూరు గ్రామం లో ఊటుకూరు దళితులకు భూమి కొనుగోలు పథకం ద్వారా ఇచ్చిన 90 ఎకరాల భూమిని వెంటనే సర్వే చేసి ఇవ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. గురువారం విడవలూరు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ 2018లో చంద్రబాబునాయుడు ప్రభుత్వం భూమికొనుగోలు పథకం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. విడవలూరు మండలం ఊటుకూరులో సర్వేనంబర్ 1288 నుండి 1294 వరకు 90 ఎకరాల 86 సెంట్లు ఎస్సి కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సి కార్పొరేషన్ వారు రైతుకు 7కోట్ల 45లక్షల 595రూపాయిలు రైతుకు చెల్లించారని తెలిపారు. 99మందికి పంపిణీ చేసారని తెలిపారు. అయితే అక్కడ ఉన్న రాజకీయ నాయకుడు ఏ పార్టీ గెలిస్తే ఆపార్టీలో చేరుతో 50 ఎకరాల భూమిని సాగు బడి చేసుకొంటూ 40 ఎకరాలు వదిలివేసారని తెలిపారు. ఎన్నిసార్లు రెవెన్యూ అధికారుల చుట్టు తిరిగి సర్వే చేసి ఇవ్వమన్నా లబ్ధిదారులకు ఇవ్వలేదని తెలిపారు. 8 సంవత్సరాలు అవుతున్నా రాజకీయ నాయకుడికి భయపడి రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఇవ్వ లేదన్నారు. ఆనాయకుడి పలుకుబడికి అధికారులు భయపడుతున్నారని తెలిపారు. 50 ఎకరాలకు వరిపంట వేసుకొని 50కోట్లు సంపాదించుకొన్నారన్నారు. దళితులకు మొండి చేయి చూపించారని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా రాజకీయ నాయకుడికి భయపడుతున్నారని తెలిపారు. ఇప్పుడు దళితులకు భూ లబ్దిదారులకు ఎస్సి కార్పొరేషన్ డబ్బులు కట్టాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. కాబట్టి వెంటనే సర్వేచేసి ఇవ్వకపోతే అమరావతిలో సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని పోతామని తెలిపారు. దళిత నాయకులు పాపయ్య మాట్లాడుతూ 8 సంవత్సరాల నుండి పోరాడుతున్నా కూడా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు నాయకురాలు శేషమ్మ, ఊటుకూరు నాయకుడు అద్దంకి కార్తీక్, వెంకటేశ్వర్లు, లలితమ్మ, ఇంకా అనేకమంది దళితులు పాల్గొన్నారు.

# మెహదీపట్నంలో లిఫ్ట్ ప్రమాదం.. నాలుగున్నరేళ్ల చిన్నారి మృతి




హైదరాబాద్ :పలనాడు జ్యోతి: హైదరాబాద్లో లిఫ్ట్లో ఇరుక్కుని చిన్నారి మృతి చెందిన ఘటన మరవక ముందే మరో ఘటన చోటు చేసుకుంది. మెహదీపట్నంలోని సంతోష్ నగర్ కాలనీలో నాలుగున్నరేళ్ల చిన్నారి సురేందర్ లిఫ్ట్లో ఇరుక్కుని మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్కు చెందిన శ్యామ్ బహదూర్ వాచ్ మెన్గా సంతోష్ నగర్ కాలనీలోని ముజ్తాబా అపార్ట్మెంట్లో పనిలో చేస్తున్నారు. భార్య, కుమార్తె, కుమారుడు సురేందర్తో కలిసి లిఫ్ట్ పక్కనే ఉన్న చిన్నగదిలో ఉ ంటున్నారు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో సురేందర్ ఆడుకుంటూ లిఫ్ట్ దగ్గరకు వెళ్లాడు. ఆ సమయంలో తలుపుల మధ్యకు వెళ్లగా.. పైన ఎవరో లిఫ్ట్ నొక్కడంతో.. తలుపులు క్లోజ్ కాకుండానే లిఫ్ట్ పైకి దూసుకెళ్లింది. దీంతో లిఫ్ట్లోనే ఆ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. లిఫ్ట్ మధ్యలో ఇరుక్కుని రక్తపుమడుగులో ఉన్న బాలుడిని అపస్మారకస్థితిలో కనిపించడంతో.. తల్లిదండ్రులు రోదిస్తుండగా.. అపార్ట్మెంట్ వాసులు బాలుడిని హుటాహుటిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి.. పోలీసులకు కంప్లైంట్ చేశారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు. కొడుకు చనిపోయాడన్న విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీటి మున్నీరుగా విలపించారు.

# ఆదాలను కలిసిన 21, 34వ డివిజన్ల వైసీపీ నాయకులు



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు లిఆదాల ప్రభాకర్ రెడ్డి ని గురువారం ఆయన కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 21, 34 డివిజన్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్సార్ భాయ్, అల్లూరు రాజకుమార్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# కనుల పండుగా గరుడ సేవా కార్యక్రమం



కావలి (పలనాడు జ్యోతి )మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం కొండ్ర బిట్రగుంట ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు భాగంగా నాలుగో రోజు వైభవంగా గరుడ వాహన సేవ భారీగా పాల్గొన్న స్వామి వారి భక్తులు, గ్రామస్తులు గరుడ వాహన సేవలో పాల్గొని స్వామి వారి వాహనాన్ని తన బుజాలతో మోసిన కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి భక్తిశ్రద్ధలతో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే.. స్వామి వారి ప్రాంగణంలో భక్తులకు ప్రసాదం అందజేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపినారు

# యాదవ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన పలువురు కావలి నేతలు




కావలి (పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ బుధవారం మలిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ కార్యక్రమానికి కావలి రావడం జరిగింది. ఈ సందర్భంగా కుర్రా సూర్యనారాయణ, సన్ని బోయిన నారాయణ, జనిగర్ల మనోహర్, సన్నిబోయిన కమల్ కుమార్, గుండ్లపల్లి రమణయ్య తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై నరసింహ యాదవ్ ని కలిశారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ జయప్రదం చేయాలి.



సఖినేటిపల్లి పలనాడు జ్యోతి, మార్చ్ 13: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం మార్చ్ 14 తేదిన జరగబోవు జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ సభ జయప్రదం చేయాలని, చిత్రాడ లో జరగనున్న జనసేన పార్టీ 12 వ ఆవిర్భావసభ కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొనే సభకు ఏ గ్రామం నుండి ఎంత మంది సభకు హాజరవుతారని, ఎన్ని కార్లు, బస్సులు బయలుదేరే సమయం, వాటి జాగ్రత్తలను రాజోలు నియోజకవర్గం సమన్వయకర్త గా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎండీ ఇస్మాయిల్ బేగ్ మోరీ, శృంగారపాడు, అంతర్వేది కర, అంతర్వేది దేవస్థానం, గొంది, సఖినేటిపల్లి గ్రామల నుండి విచ్చేయు ఆవిర్భావ సభకు జరుగుతున్న ఏర్పాటులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో జనసేన కార్యకర్తలు, నీటి సంఘం అధ్యక్షుడు ఏ బాబ్జీ నాయుడు, ఎంపీటీసీ నాగరాజు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆదాలను సత్కరించిన నెల్లూరు రూరల్ వైసీపీ నాయకులు



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షులుగా నియమితులైన సాదు పెంచల్ రెడ్డి, 23 వ డివిజన్ వైసీపీ ఉపాధ్యక్షులుగా నియమితులైన ఉండేలా నారాయణరెడ్డి తదితరులు మాజీ ఎంపీ ఆదాలను శాలువాలు కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నూతనంగా పదవులు పొందిన నాయకులను అభినందించి సూచించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ యనమల మల్లికార్జున రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆదాల ఆశీస్సులు అందుకున్న నూతన వధూవరులు



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలతలు ఆదాల ప్రభాకర్ రెడ్డి మాగుంట లేఔట్ లో పిడూరు సునీల్ రెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా గురువారం నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసు నాయుడు, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, నాగ శ్రీనివాసులు రెడ్డి, వై వి రెడ్డి, శ్రీధర్ బాబు, కల్లూరు లక్ష్మీరెడ్డి, షేక్ అల్లా బక్షు, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్డు పనులు చేపట్టాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి (మార్చ్ 13)పల్నాడు జ్యోతి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నేతాజీ నగర్ లో రూ 20 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతులను మెరుగుపరచేందుకు గత నాలుగేళ్లలో కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో గచ్చిబౌలి డివిజన్ ను ఇంకా వేగంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్,ఉపాధ్యక్షులు రాయుడు,సీనియర్ నాయకురాలు రాజేశ్వరమ్మ,జయ రెడ్డి,సీనియర్ నాయకులు రవి నాయక్,తిరుపతి, సంతోష్, శ్రీనివాస్,చారి,దశరథ్ నాయక్, గణేష్ నాయక్,నరసింహ యాదవ్, బాలరాజు సాగర్, శ్రీను,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నేతాజీ నగర్ కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదని నిరసన తెలిపిన వైయస్సార్ సి పి నాయకులు.



మండపేట మార్చి 13 పలనాడు జ్యోతి ప్రతినిధి ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి,మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ తలపెట్టిన యువత పోరు కార్యక్రమంలో మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పతివాడ నూక దుర్గారాణి పాల్గొన్నారు.బుధవారం మండపేట పట్టణ వైఎస్ఆర్సీపీ కార్యాలయం నుండి నాయకులు,కార్యకర్తల తో కలిసి ర్యాలీగా వెళ్ళారు. మాజీ ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి,వినిపే విశ్వరూప్,మండపేట నియోజకవర్గ నాయకులు కర్రి పాపారాయుడు లతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వంగా ఏర్పడి 9నెలలు అయిన ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయకుండా చంద్రబాబు గారు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారన్నారు.దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు అందేలా చేశారన్నారు. అదేవిధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచారని,ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. విద్యార్థులు తమ చదువులు మధ్యలోనే ఆపేసి పనులకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తు లో తమ నాయకుడు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వం లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరంచారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం ఎంపీపీ వేడిశెట్టి సత్యవేణి,నౌడు వెంకటరమణ,కౌన్సిలర్లు మందపల్లి రవి,మాజీ ఏ.ఎం.సీ చైర్మన్లు సిరిపురపు శ్రీను, నక్కా సింహాచలం, వైఎస్ఆర్సీపీ నాయకులు దూలం వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పురం గ్రామం లో ఉద్యాన అధికారిణి సుధామయి



కావలి పలనాడు జ్యోతిదగదర్తి మండలము నారాయణ పురం గ్రామం లో ఉద్యాన అధికారిణి సుధామయి మిరప మరియు మామిడి తోటలను సందర్శించారు. నల్ల తామర పురుగు ఉదృతి ఎక్కువ ఉండడాని గమనించారు. నల్ల తామర పురుగులు ఈ కొత్తరకం తామర పురుగులు ఒక మి.మి కన్నా చిన్నగా నలుపు రంగు లో సన్నగా పొడవూ గా ఉంటాయి. వీటిని పురుగు మందుల తో నివారించడం కష్టం. ఇవి మిరప లో ఎక్కువ గా ఆశించి నష్టాన్ని కలుగ జేస్తయి.ఇవి మామిడి, మిరప, టొమాటో, బెండ, వంగ పంటలను కూడా ఆశిస్తునాయి. వీటిని సమగ్ర సస్య రక్షణ తో నివారించడం సాధ్యం. ఏకరనికి 50 నీలి రంగు జిగురు అట్టలు పెట్టాలి, 10 లీటరు నీటికి 0.2 గ్రా ల ఫిప్రోనిల్ 80 లేదా 1.2 గ్రా సయాంట్రినిపోల్ లేదా 0.2 గ్రా అసిటమిప్రిడ్ లేదా ఇమిడ క్లోప్రిడ్ 0.2 గ్రా తపని సరిగా వేప నూనె (10000 ) 30 మిలి కలిపి మార్చి మార్చి పిచికారీ చేయాలి. వేప నూనె వలన తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించ వచ్చు. జీవసిలిద్రం బవేరియా బసియన లేదా లేకనిసియం లెకన్ ఒక లీటర్ నీటి కి 5 మి లీ కలిపి పిచకారీ చేయాలి. రైతులు సింథటిక్ పైరత్రాయిడ్ వాడడం మంచిది కాదు.

# పట్టుదల ఉంటే సాధించలేనిది లేదు...

## వై.సి వెంటోరియస్ గ్రూప్ సీ.ఈ.ఓ చిన్ని యశోవర్ధన్..




కావలి పలనాడు జ్యోతి: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీను లేదని ధైర్యంతో ముందుకు సాగితే విజయం తప్పక వరిస్తుందని వై.సి వెంటోరియస్ గ్రూప్స్ సీ.ఈ.ఓ చిన్ని యశోవర్ధన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు సాయి భక్త మండలి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి చిన్ని యశోవర్ధన్ ను కమిటీ సభ్యులు ఘనంగా శాలువులతో ,పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా చిన్ని యశోవర్ధన్ మాట్లాడుతూ తనను ఘనంగా సత్కరించిన సాయి భక్త మండలి సభ్యులు, ఆర్యవైశ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.చదువుకునేటప్పుడే మన భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకుని మనం అనుకున్నది సాధించే దిశగా ప్రయత్నం చేస్తే విజయం తప్పక వరిస్తుందని దానికి నిదర్శనం నేనే అని తెలిపారు. అందరూ ఎంచుకునే మార్గం కాకుండా కష్టమైనా మెరైన్ ఇంజనీర్ గా పూణేలో పూర్తి చేసి ఉద్యోగరీత్యా షిప్ లలో పనిచేస్తూ ఉన్నత స్థితికి చేరుకున్నానని అలానే ఉద్యోగం తోనే ఆగిపోకుండా మన ఆశయాలను నెరవేర్చుకునేందుకు కష్టపడి ఆ షిప్ లకే ఓనర్ అయ్యానని అన్నారు. ఆ షిప్పులపై నా పేరు చూసుకున్నప్పుడల్లా నాకు చాలా గర్వంగా ఉంటుందని అన్నారు.నేను కావలికి చెందిన తులసి హార్ట్ ఫుడ్స్ అధినేత వరప్రసాద్ కూతురిని పెళ్లి చేసుకోవడం అదృష్టం వరించిందని అలానే నా విజయం లో నా సతీమణి నా వెంటే ఉండి నా విజయానికి బాటలు వేసిందని అన్నారు. అలానే సొంత గడ్డ నెల్లూరుపై ఉన్న అభిమానంతో నెల్లూరు ఇండస్ట్రియల్ జోన్ లో గ్రీన్ టెక్నాలజీ ఉపయోగించుకోవాలని కోరికతో టెర్రినోవా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించానని అన్నారు. అలానే యువత ఇండస్ట్రియల్ వైపు అడుగులు వేయాలని తపన ఉంటే మా కంపెనీని సంప్రదించిన వారికి అవకాశాలతో పాటు సలహాలు సూచనలు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి భక్త మండలి సభ్యులు ఏ రామకృష్ణ, జీ.వీ.ఎస్ ప్రసాద్, కె.వి.ఎన్ కుమార్, కె.వి కృష్ణ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భోజనం పంపిణి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట /పెనుగొండ మార్చి 13: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఐదు రోజులు వేడుకల్లో భాగంగా నాలుగోవ రోజు ఆచంట నియోజకవర్గం, పెనుగొండ మండలం పెనుగొండ గ్రామం లో జాతీయ కాపు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు జనసేన నాయకులు మండెల శ్రీనివాస్ ఆర్థిక సహాయం తో పేదలకు భోజనం పార్సిల్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్యతిధిగా పెనుగొండ ఎస్సై కొప్పిశెట్టి గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ 2015 నుండీ ఆచంట నియోజకవర్గం లో జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఐదు రోజులు నిర్వహించడం జరుగుతుందని, ఐదురోజులు వేడుకలు ఆచంట నియోజకవర్గం జనసేన నాయుకులు, వీరమహిళలు అనేక సేవా కార్యక్రమం పండుగ వాతావరణం లో చేయడం సంతోషంగా ఉంది అన్నారు.అందులో భాగంగా ఈ రోజు పేదలకు భోజనం పార్సిల్స్ పంపిణి చేసి పేదల ఆకలి తీర్చిన మండెల శ్రీనివాస్ అభినందనలుతెలియజేశారు ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఉమ్మడి పగో జిల్లా జాయింట్ సెక్రటరీ రావి హరీష్ బాబు, పెనుగొండ మాజీ జనసేన అధ్యక్షులు కంబాల బాబులు, జనసేన వీరమహిళ, జాతీయ కాపు సంఘం ట్రెజరరీ శ్రీమతి బొరుసు కళ్యాణి, వల్లూరు గ్రామ జనసేన అధ్యక్షులు కడిమి ఉమా మహేశ్వరస్వామి, ఆచంట మండలం జనసేన ఉపాధ్యక్షులు తోట ఆదినారాయణ,యర్రంశెట్టి బాబురావు,కొల్లి నరసింహ రావు, పోడూరు గ్రామ అధ్యక్షులు బొక్క గణపతి, గ్రామప్రధాన కార్యదర్శిలు ఇర్రింకినాగరాజు,మహేంద్ర, తన్నీడి రాంబాబు, నాయుకులు తోట సాయిబాబా, రావి, తాళం రమేష్, కొసన నాయుడు, మొదలగువారుపాల్గొన్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శుక్రవారం.14.03.2025

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ కి చెల్లి అశోక్ నివాసంలో ఘన సన్మానం.





ముమ్మిడివరం పలనాడు జ్యోతి మార్చి 13 :పల్లెపాలెం సెంటర్లో ఉన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ నివాసంలో ఈరోజు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ విచ్చేసినారు, విజయ్ కుమార్ కి చెల్లి శాంతి అశోక్ దంపతులు సాలువ కప్పి,పూల గుచ్చాలతో ఆయనను సన్మానించారు, అలాగే తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆయనకు పూలగుచ్చెలతో అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నగర్ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, నియోజకవర్గ క్రిస్టియన్స్ సెల్ అధ్యక్షులు కాశి లాజర్, మోర్త ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి వైభవంగా డోలోత్సవం.





సఖినేటిపల్లి పలనాడు జ్యోతి, మార్చ్ 13: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయం పరిది లో గల నాలుగు కాళ్ళ మండపం లో స్వామివారి డోలాపౌర్ణమి రోజున డోలోత్సవం వైభవంగా నిర్వహించారు. నరసింహుని కుమారుడు పరమేశుని మూడవ నేత్రంతో భస్వం అవ్వగా రెండవరోజు స్వామివారి నాలుగు కాళ్ళ మండలంలో 50 సంవత్సరాల నుండి దూశనపూడి గ్రామ కాపురస్తులు చేన్ను వారి కుటుంబ సభ్యుల సహకారంతో డోలోత్సవం ను చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్తానాచారి రంగాచార్యులు, పి పుల్లయాచార్యులు, సీతారామ్ లతో, ఆలయ పరివేక్షకులు విజయసారది, శ్రీను, చెన్ను సాంభశివరావు, కనకదుర్గ, వర్మ, నాగశిరిష, వైష్ణవి నాగ సాయి, వెదేశ్ నాగసాయి, విజయవేంకట నాగ భూషణం, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పరామర్శ



కోవూరు (పలనాడు జ్యోతి )మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరులో పెళ్లకూరు కాలనీలో కోవూరు పంచాయతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 05 వ వార్డు సభ్యులు పాలపర్తి నాగలక్ష్మి తండ్రి సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో మృతి చెందినారు. పెళ్ళకూరు కాలనీలోని వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి వారి వెంట స్థానిక నాయకులు ఎంపీటీసీ సభ్యులు తలపల వేణు మస్తానయ్య మునెయ్య వార్డు సభ్యులు శ్రీనివాసులు సుబ్బారెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు

# ఏపీఎస్ఆర్టీసీ తెనాలి డిపో



తెనాలి( పల్నాడు జ్యోతి) మార్చ్ 13, టెన్త్ క్లాస్ చదివే పిల్లలకి వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి,17.03.2025 నుండి టెన్త్ క్లాస్ పరీక్షలు జరుగుచున్నవి. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ సందర్భంగా ప్రభుత్వం వారు టెన్త్ క్లాస్ పరీక్షలకు హాజరగు విద్యార్థిని విద్యార్థులకు హాల్ టికెట్ చూపించిన ఎడల ఎక్కడి నుంచి ఎక్కడి వరకు అయినా ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది. కావున విద్యార్థులు టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ 17వ తారీకు నుంచి ఈనెల చివరి వరకు తమ హాల్ టికెట్ ను చూపించిలి ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చని అందరికీ తెలియజేస్తున్నాము. పరీక్షలకు హాజరగు విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశము ఉపయోగించుకొని, పరీక్ష సమయమునకు చేరుకుని చక్కగా పరీక్షలు రాయాలని కోరుచున్నాము. డిపో మేనేజర్ తెనాలి

# మడకం యాకోబు పై దాడి చేసిన కన్నాపురం రేంజర్ శివరామకృష్ణ. సబ్ డి ఎఫ్ ఓ వెంకటసుబ్బయ్యను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

## విధులు నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలి ఆదివాసి గిరిజన సంఘం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్



జంగారెడ్డిగూడెం/మార్చి 13, (పలనాడు జ్యోతి ప్రతినిధి) : ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ. గిరిజన జిల్లా నాయకులు కూరం సత్యనారాయణ మాట్లాడుతూ బుట్టాయిగూడెం మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన మడకం యాకోబు గత ప్రభుత్వం అటవీ హక్కుల చట్ట 2006 ప్రకారం 4 ఎకరాలు పోడు భూమికి పట్టా ఇవ్వటం జరిగింది ' సదరు భూమిలో ఉన్న కలపను తీయటానికి దొర మామిడి గ్రామానికి చెందిన గార్డు లాల్ అడగగా 50వేలు కట్టండి అనుమతులు ఇస్తామని చెప్పటంతో ఆన్ రిజర్డు భూమికి అనుమతులు కోసం 50,000 రూపాయలను కట్టడం జరిగింది తన పట్టా భూముల్లో ఉన్న కలుపును తీసి బయటికి తోలే క్రమంలో కన్నాపురం అధికారులు రావటంతో జరిగిందని. అనుమతులు ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు ఆపుతున్నారని విషయం తెలుసుకుందామని కన్నాపురం రిజర్వ్ ఆఫీస్ కు వెళ్లిన మడకం యాకోబును కన్నాపురం రేంజరు సభ డి ఎఫ్ ఓ విచక్షరహితంగా కొట్టడం కొట్టటమే కాకుండా కులం పేరుతో దూషిస్తూ మాట్లాడారని అనుమతులు ఉన్నప్పుడు కూడా విచక్షణా రహితంగా కొట్టడం స్పృహ తప్పి పోవటంతో బు ట్టాయిగూడెం హాస్పటల్ కి తీసుకురావడం జరిగింది బుట్టాయిగూడెం హాస్పటల్ నుంచి జంగారెడ్డిగూడెం రెఫర్ చేయడంతో వైద్యం పొందుతూ ఉన్నారు. ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేయటమే కాకుండా దాడి చేసి గిరిజనులకి స్పృహ కోల్పోయే విధంగా దాడి చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన సంఘం మరియు గిరిజన ఆదివాసి సంఘ నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతావని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలోని ఆదివాసి గిరిజన సంఘ నాయకులు పోలోజు నాగేశ్వరావు సోయం శ్రీను మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అమరావతి మండలంవైకుంటపురం బ్రిడ్జి నిర్మాణం పై మాట్లాడిన పెద్ద కూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్



అమరావతి పలనాడు జ్యోతి శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో అమరావతి మండలం వైకుంఠపురం బ్యారేజి నిర్మాణం పై మాట్లాడిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు. కృష్ణా నది పై అమరావతి మండలంలోని వైకుంఠపురం బ్యారేజి నిర్మాణంతో కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్న ఎమ్మెల్యేలి అమరావతి రాజధాని ప్రాంతానికి మెరుగైన రహదారి అనుసంధానాన్ని అందిస్తుంది, అభివృద్ధి పనులను వేగవంతం కావడమే కాకుండా అవసరమైన నీటి సౌకర్యాన్ని అందించవచ్చన్న ఎమ్మెల్యే.వైకుంఠపురం, అమరావతి వంటిపుణ్యక్షేత్రాలు మరియు చారిత్రక ప్రదేశాలకు యాత్రికుల రాకను పెంచుతుంది, దీని ద్వారా ఇక్కడి పర్యాటక రంగం మెరుగుపడుతుందన్న ఎమ్మెల్యే.లిప్రస్తుతం కృష్ణా నదిపై ఉన్న ప్రకాశం బ్యారేజికి 23 కి.మీ ఎగువన నిర్మించే బ్యారేజి తో 10 వరద నీటిని నిల్వ చేసుకోవచ్చన్న ఎమ్మెల్యే. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఫిబ్రవరి 13, 2019 న శంకుస్థాపన చేసిన ప్రాజెక్ట్ నీటి అవసరాలను తీర్చడంలో ఎంతగానోఉపయోగపడుతుందన్న ఎమ్మెల్యే. వరదల సమయంలోవైకుంఠంలో వరదనీటినిఅదుపుచేసేందుకుఅధికారులతో కలిసి అర్థరాత్రి కూడా పని చేసిన పరిస్థితులు ఉన్నాయన్నఎమ్మెల్యే. వరదలను సైతం అదుపు చేసేందుకు ఉపయోగపడే బ్యారేజి నిర్మాణాన్ని ఎప్పుడు మొదలు పెడతావో, ఎప్పుడు పూర్తిచేస్తామోప్రజలకుచెప్పాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించి, పరిసర ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలను తీర్చడంలో సహాయపడే బ్యారేజి నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరిన ఎమ్మెల్యే.

# శ్రీ సురభి డిస్ట్రిబ్యూటర్ సెంటర్ ఆఫర్

విడవలూరు( పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు గ్రామంలో శ్రీ సురభి డిస్ట్రిబ్యూటర్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా వివాహ ది శుభకార్యాలకు పార్టీలకు ఫంక్షన్లకు డిన్నర్లకు బల్క్ ఆర్డర్ల పై శ్రీ సురబి పాలు పెరుగు పన్నీరు సప్లై చేయబడును టీ షాపులకు హోటల్స్ తక్కువ రేటుకే రెగ్యులర్ గా సప్లై చేయబడును మా వద్ద పాలు పెరుగు మజ్జిగ లస్సి నెయ్యి పన్నీరు ఫ్లేవర్డ్ మిల్క్ దొరుకును కావున విడవలూరు మరియు మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నాం టి వినోద్ కుమార్ (9949735234)

# మున్నంగి గ్రామంలో జొన్న పంటపై అవగాహన సదస్సు



కొల్లిపర పలనాడు జ్యోతి: మున్నంగి గ్రామంలో ఎన్ఆర్ఐ వారి మహేంద్ర జొన్న పంట పండిస్తున్న రైతులతో పంట దిగుబడి గురించి, రైతులతో మాట్లాడుతున్న ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజా. ఈ కార్యక్రమంలో ఆళ్ల వీరారెడ్డి, కంచర్ల అమృత రాజు, భీమవరపు చిన్నకోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జెండాను పీకేశారు





కంభం :పలనాడు జ్యోతి: కంభం గ్రామంలోని స్థానిక కందులాపం సెంటర్ కూడలిలో గత 20 సంవత్సరాలుగా ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నేషనల్ హైవే అథారిటీ వారు పీకేశారు. ప్రతి కార్మికుడు మేడే కార్యక్రమంలో జెండాను ఆవిష్కరించుకుని రెడ్ సెల్యూట్ చెప్పుకుంటారు. అటువంటి సిఐటియు జెండాను అమానుషంగా పీకేయడం వలన ఇక్కడి కార్మికులు సవాల్గా మారింది. నేషనల్ హైవే అథారిటీ వాళు సిఐటియు జెండా వారికి ఏ విధంగా అడ్డంగా ఉందని తొలగించారు సమాధానం చెప్పాల్సి ఉందని కంభం మండల సిఐటియు నాయకులు మరియు కార్మికులు డిమాండ్ చేశారు. సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు కంభంలోని స్థానిక కందులాపురం సెంటర్ కూడలి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తామని, స్థానిక తహశీల్దారుకు వినతిపత్రం అందజేసి అదే స్థలంలో సిఐటియు జెండాను మరల ఆవిష్కరిస్తామని తెలియజేశారు.

# శేరిలింగంపల్లిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (మార్చ్13)పల్నాడు జ్యోతి శేరిలింగంపల్లి నియోజకవర్గ లో అక్కడక్కడ నెలకొన్న డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని గురువారం జలమండలి ప్రధాన కార్యాలయంలో జీఎం అశోక్ రెడ్డి ని పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ లో అక్కడక్కడ నెలకొన్న డ్రైనేజి సమస్యల పరిష్కారానికి నిధులను మంజూరి చేయాలనీ , పెరుగుతున్న జనవాసలకు అనుగుణంగా కాలనీ వాసుల దాహార్తి ని తీర్చడానికి, మిగిలిపోయిన అసంపూర్తి మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము కొరకు అదనంగా నిధులు మంజూరి చేయాలని కోరారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచి నీటి ఎద్దడి రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజావాసరాలును దృష్టిలో పెట్టుకొని అదనపు మంచి నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకులంగా స్పందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పైన పేర్కొన్న సమస్యల పై సానుకూలంగా స్పందించడం జరిగినది. అదేవిధంగా డ్రైనేజి సమస్య పరిష్కారానికై పైప్ లైన్ నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేస్తామని, అదనపు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తామని, హామీ ఇచ్చారు.

# పేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను బహుకరణ




కావలి (పలనాడు జ్యోతి) మార్చి 13 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంకావలి పట్టణం కావలి కాటన్ స్టోర్ యజమాని పాలిశెటి శ్రీనివాసులు – సునీతలిదంపతుల మనవడు గౌతమ్ కుమార్ – గౌతమి దంపతుల కుమారుడు చిరంజీవి(చాణక్య రామ్)మొదటిపుట్టిన రోజు(13-03-2025)సందర్భంగాకావలిపట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఉచితంగా కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న నిరుపేద మహిళ షేక్ . సుల్తాన్ బీ బీకి స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను బహుకరణ చేశారు ఈ కార్యక్రమంలో దాతలు పాలిశెట్టి. శ్రీనివాసులు -సునీత దంపతులు, బాబు తల్లిదండ్రులు గౌతం కుమార్- గౌతమి దంపతుల,దాత కుమార్తె అమూల్య , సంస్థ సీనియర్ సభ్యులుఎం వి ఎన్ ప్రసాద రావు , సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా మరియు కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు పాల్గొన్నారు ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ చిరంజీవి చాణక్య రామ్ మొదటి పుట్టిన రోజును పురస్కరించుకోని పేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను బహుకరణ చేసిన దాతలు దాతలు పాలిశెట్టి శ్రీనివాసులు - సునీత దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జిరంజీవి చాణక్య రామ్ కు సంయుక్త సేవా సంస్థ ద్వారా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని,చాణక్య రామ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు చాణక్య రామ్ కి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న సురేంద్రను అభినందించారు. లబ్దిదారులు షేక్.సుల్తాన్ బి బీ మాట్లాడుతూ తనకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను అందజేసిన దాతలకు మనస్ఫూర్తిగా కృత్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న బాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# రేపు పాలకొల్లులో డయాలిసిస్ కేంద్రం ప్రారంభం

పాలకొల్లు : పలనాడు జ్యోతి: పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన డయాలిసిస్ కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రేపు(శుక్రవారం) ప్రారంభించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రెండు డయాలిసిస్ కేంద్రాలు మంజూరు కాగా దానిలో పాలకొల్లు ఒకటి. పాలకొల్లులో గతంలో టిడిపి ప్రభుత్వంలో 100 పడకల ప్రభుత్వాసుపత్రికి అప్పటి ఎమ్మెల్యే రామానాయుడు కృషితో రూ. 12.60 కోట్లు మంజూరయ్యాయి. గత వైసిపి ప్రభుత్వంలో పూర్తి కావలసిన ఈ పనులు ఐదేళ్లు గడిచిన పూర్తి కాలేదు. జరిగిన పనుల్లోనూ అడుగడుగునా నాణ్యత ప్రమాణాలు లోపించి ప్రారంభానికి నోచుకోక ముందే పలుచోట్ల బీటలు తీశాయి. ఈ దశలో మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రి రామానాయుడు చొరవ తీసుకొని పనులు శరవేగంగా జరిగేలా దృష్టి సారించారు. అందులో భాగంగా పనులు జరుగుతున్నాయి.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శుక్రవారం.14.03.2025

# హాజరైన పారిశ్రామిక వేత్తలు - పరస్పర సహకారం తోనే అభివృద్ధి సాధ్యం



రాజమహేంద్రవరం:-పలనాడు జ్యోతి: మార్చ్ 13 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో, నైపుణ్య సమీకరణ మరియు జ్ఞాన అవగాహనలతో జీవనోపాధుల పెంపుదల ధేయంగా " సంకల్పం" పేరుతో నేడు ఇండస్ట్రీ మీట్ జే ఎన్ రోడ్డు లోని ప్రవేటు సమావేశ మందిరం వేదికగా ఒక రోజు కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయా పరిశ్రమలకు కావలసిన నైపుణ్యం పెంచే ప్రయత్నం లో వారి సూచనలు సలహాలు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం జిల్లా యంత్రాంగం, పరిశ్రమల మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. పరిశ్రమలు పేర్కొన్న అంశాలను గుర్తించి ఆ మేరకు మెరుగైన శిక్షణాకార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ ఇండస్ట్రీ మీట్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు అధ్యక్షత వహించడం జరిగింది.

పలు ఇండస్ట్రీల ప్రతినిధులు మరియు మానవ వనరులు ఎగ్జిక్యూటివ్ లు వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ ప్రిన్సిపల్, అసిస్టెంట్ డైరెక్టర్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ధవలేశ్వరం, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రామన్ శ్రీవనిధర్ రామన్ , జిల్లా ఉపాధి కల్పనాధికారి హరిచంద్ర ప్రసాద్, యంగ్ ప్రొఫెషనల్ సిహెచ్ రాజ్ కుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి డి జి మురళి లుతదితరులు పాల్గొన్నారు.

ఈ ఇండస్ట్రీ మీట్ నందు ఉదయం సభానంతరం ప్యానల్ డిస్కషన్ సెషన్ నిర్వహించడం జరిగింది. సర్వా రాయ షుగర్స్ ప్రతినిధి రాజ్ కుమార్, ఆటో మోటివ్ మ్యానుఫ్యాక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి- అశోక్ కుమార్, వరుణ్ మోటార్స్ ప్రతినిధి-.సుబ్బారావు ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్, గవర్నమెంట్ కాలేజీ, రాజమండ్రి ప్రతినిధి శ్రీ యర్రా రాము, నవతా ట్రాన్స్పోర్ట్ ప్రతినిధి వేదవ్యాస్ ప్రభృతులు పాల్గొని ఆయా పరిశ్రమ లకు కావలిసిన నైపుణ్యాలపై వారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలియ చేయడం జరిగింది.

ఈ సభా కార్యక్రమం నకు సమన్వయ కర్త గా బేదంపూడి బాబు వ్యవహరించగా, ప్రియా వందన సమర్పణ చేయగా తూర్పు గోదావరి జిల్లా నలుమూలల నుండి నైపుణ్య అభివృద్ధి సమన్వయ కర్తలు జిల్లాలోని స్కిల్ హబ్ నుండి స్కిల్ కాలేజ్ నుండి హాజరు కాగా ఇండస్ట్రీస్ మీట్ జయప్రదమైంది.

ఈ సభలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కొవ్వూరు ప్రిన్సిపల్ శ్రీమతి సునీత ను నైపుణ్య అభివృద్ధి సంస్థ ఉద్యోగ అవకాశాల కోసం నైపుణ్యం పెంచే అంశాల కలయిక తో కూడిన శిక్షణలతో యువత కు నియామకాలు కల్పించి నందుకు , సర్వారాయ షుగర్స్ ప్రతినిధి రాజ్ కుమార్ ను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా స్కిల్ హబ్ కు అందించిన సేవలు గుర్తించి పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి డి జి మురళి సంస్థ తరపున జ్ఞాపికలతో పారిశ్రామిక వేత్తల ప్రతినిధులను సత్కరించారు.

# చట్టం గురించి తెలుసుకో - నీ హక్కులు కాపాడుకో

రికవరీ ఏజెంట్లు వేధిస్తే ఈ సెక్షన్ కింద కేసులు నమోదు చేయవచ్చు...

రికవరీ ఏజెంట్ల వేధింపులపై పూర్తి సమాచారం ఇక్కడ ఉంది:

రికవరీ ఏజెంట్ల వేధింపులు, చట్టపరమైన చర్యలు:

వేధింపుల రకాలు:

రికవరీ ఏజెంట్లు ఇంటికి వచ్చి బెదిరించడం, దుర్భాషలాడటం, భౌతిక దాడికి పాల్పడటం వంటివి చట్టవిరుద్ధం.

సమయం, సందర్భం లేకుండా ఫోన్లు, మెసేజ్‌లతో వేధించడం కూడా నేరమే.

రుణగ్రహీతల వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు వెల్లడించడం లేదా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వంటివి కూడా నేరమే.

చట్టపరమైన చర్యలు:

రికవరీ ఏజెంట్లు వేధిస్తే, వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

భారతీయ శిక్షాస్మృతి (IPC)లోని సెక్షన్లు 506 (నేరపూరిత బెదిరింపు), 509 (మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం), 341 (అక్రమ నిర్బంధం), 323 (గాయపరచడం) వంటి వాటి కింద కేసులు నమోదు చేయవచ్చు.

రికవరీ ఏజంట్లు ఇంటికి వచ్చి బెదిరిస్తే, అది చట్టవిరుద్ధమైన చొరబాటు కిందకు వస్తుంది.

రికవరీ ఏజెంట్ల వేధింపులకు సంబంధించిన అన్ని ఆధారాలను (ఆడియో, వీడియో రికార్డింగ్‌లు, మెసేజ్‌లు, కాల్ డేటా) భద్రపరచుకోవాలి.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) మార్గదర్శకాల ప్రకారం, రికవరీ ఏజెంట్లు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల మధ్య మాత్రమే రుణగ్రహీతలను సంప్రదించాలి.

మీరు మీ లోన్ ఆఫీసర్ లేదా బ్యాంకును సంప్రదించి రికవరీ ఏజెంట్లు చేస్తున్న వేంధిపులను నివేదించవచ్చు. దీంతో వారు రికవరీ ఏజెంట్లపై చర్యలు తీసుకుంటారు.

పరువు నష్టం దావా:

రికవరీ ఏజెంట్లు రుణగ్రహీతల పరువుకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే, పరువు నష్టం దావా వేయవచ్చు.

ఖాళీ చెక్కులు, బాండ్ పేపర్లు:

రుణగ్రహీతల నుంచి ఖాళీ చెక్కులు, బాండ్ పేపర్లు తీసుకోవడం చట్టవిరుద్ధం.

ఇలాంటి పత్రాలకు చట్టపరంగా విలువ ఉండదు.

ఇలాంటి పత్రాలపై ఎవరైనా మీ వివరాలు నమోదు చేస్తే అది నేరంగా పరిగణించబడుతుంది.

రికవరీ ఏజెంట్లు ఎవరైనా ఎక్కువగా వేధిస్తే, న్యాయవాది రికవరీ ఏజెంట్‌ను సంప్రదించడం ద్వారా, అతని ద్వారా అతిగా జరిగిన తప్పులపై లేదా ఏదైనా తప్పుడు చర్య తీసుకోవడం వంటి వాటిపై కోర్టుకు వెళ్ళవచ్చు.

ముఖ్య గమనిక:

రుణగ్రహీతలు తమ హక్కుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

రికవరీ ఏజెంట్లు వేధిస్తే భయపడకుండా, చట్టపరంగా పోరాడాలి. ఉత్తరాది హరి ప్రసాద్ ఫౌండర్ / సెక్రటరీ సెంటర్ ఫర్ యాక్ట్స్ అండ్ రైట్ డెవలప్మెంట్ సొసైటీ(సిఏర్ డిస్ ) రిజిస్టర్ నెంబర్:133/2024 హెల్ప్ లైన్ నెంబర్ :7660998117

# చెరువును మింగేస్తున్న పట్టించుకోని అధికారులు?





రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: నగరం రోజు రోజుకు విస్తరిస్తుంది. నూతన జిల్లాగా ఏర్పాటు, నగర పరిసర గ్రామపంచాయతీ విలీనం వెరసి గ్రేటర్ రాజమహేంద్రవరం రూపుదిద్దుకుంటున్న తరుణంలో కబ్జా దారుల కళ్ళు రూరల్ గ్రామాలపై పడ్డాయి. వీరికి తోడు ప్రభుత్వ అధికారుల అలసత్వం, రాజకీయ నాయకుల నిరంకుశత్వం కారణంగా పంచాయితీ లోగల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. రాజమహేంద్రవరం రూరల్ వెంకట నగరం పంచాయతీలో అక్రమ కట్టడాలు, ఆక్రమణలు, గ్రావెల్, ఇసుక చెప్పుకోవాల్సి వస్తే చాలానే అక్రమ, ఆక్రమణకు గురవుతున్న యదార్ధ సంఘటనలు అనేకం ఉన్నాయి. ఆ ఆక్రమణల పర్వంలో ఇదొకటి. రాజమహేంద్రవరం రూరల్ వెంకట నగరం పంచాయతీ పరిధిలోగల వెంకట నగరం నుండి రాజమహేంద్రవరం వచ్చే రోడ్డుమార్గంలో స్థానిక తిరుమల విద్యాసంస్థల ఎదురుగా ఉన్న ప్రభుత్వ చెరువు రోజు రోజుకు ఆక్రమణకు గురౌతున్నప్పటికి స్థానిక అధికారుల పట్టించుకున్న దాఖలాలు లేవు. గత 5సంవత్సరాల క్రితం స్థానిక నాయకుడు అండదండలతో తొలుత యు.వి.వి.ఎస్. టీ పేరుతో చిన్న జాగా ఆక్రమణ చేసి అందులో టీ మరియు స్నాక్ వ్యాపారం ఏర్పాటు చేసి క్రమేపీ ఒక భారీ కంటైనర్ ను ఏర్పాటు చేసి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో అక్కడి ఆక్రమణ ఆగలేదు. అదికూడా చాలనట్లు వ్యాపార కేంద్రానికి అటు ఇటూ సుమారు మరో మూడు నుండి నాలుగు సెంట్ల స్థలాన్ని కూడా ఆక్రమణ చేసి మరో వ్యాపారానికి తెరలేపే ప్రయత్నం లో నిమగ్నమై ఉన్నారు.

అక్రమ నిర్మాణంలో భాగంగా ఒక ప్రక్క పునాది కొరకు మెటల్ మరియు సిమ్మెంట్ ఇటుకలను ఆయా ప్రదేశానికి చేరవేశారు. మరోపక్క నీడ కొరకు టార్పల్ ను ఏర్పాటు చేసి ఈ ప్రదేశం కూడా మాదేనని పక్కాగా చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణకు గురవుతున్న చెరువుగట్టుపై నిర్మాణాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# నన్నయలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు : వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ



రాజానగరం:-పలనాడు జ్యోతి: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నీటి ఎద్దడిపై రూరల్ వాటర్ సప్లై డిపార్టమెంట్ అధికారులతో మాట్లాడానని, నీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంతో పాటు వసతి గృహాల్లో తన పరిశీలనలో గ్రహించిన ప్రధాన సమస్య నీటి ఎద్దడి అని, వేసవి సమీపిస్తున్న నేపధ్యంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో రెండు బోర్లు పని చేస్తున్నాయని ఇంత పెద్ద క్యాంపస్ కు అవి సరిపోవడం లేదని, అదనంగా మరో మూడు బోర్లు వేయాలని రూరల్ వాటర్ సప్లై అధికారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాస్, ఆర్.డబ్ల్యూ.ఎస్. అసిస్టెంట్ ఇంజనీర్ వి.అవినాష్ లకు తెలియజేశానని అన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలోని విద్యార్ధుల తాగునీటి అవసరాల నిమిత్తం యూనివర్సిటీకి గ్రిడ్ ద్వారా తాగునీటిని అందించాలని కోరామన్నారు. అలాగే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉన్న ప్రాంత భూభాగమంతా రాళ్ళు, సుద్ద ఉండడం వలన తరచూ బోర్లు మొరయిస్తున్నాయని, ఈ సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించాలని పేర్కొన్నామన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్ధులకు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, దీనికి అధికారులు సహకరించాలని కోరామన్నారు.

# గీత వృత్తి దారుల ఉచ్చిత ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణి మరియు గౌడ కులస్తుల సమావేశం



ఆత్రేయపురం:-పలనాడు జ్యోతి: అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం గీత వృత్తి దారులకు జై గౌడ సేన జాతీయ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గీత వృత్తి రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉచ్చిత ఇన్సూరెన్స్ బాండ్ల ను వెలిచేరు గ్రామం యు.జి గౌడ పాలెం కమ్యూనిటీ హాలు నందు 12/03/2025 బుధవారం ఉదయం 11.00 గంటలకు పంపిణి చేయుడంలిజరుగుతుంది. ఈ కార్యక్రమానికి జై గౌడ సేన జాతీయ కమిటీ నాయకులు హాజరైవుతారు, కాబట్టి జై గౌడ సేన నాయకులు గౌడ సోదరులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరుతున్నాము.. ఇట్లు, వంకా రామకృష్ణగౌడ జై గౌడ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి Ph:9505659111.

# 14 న ఆర్యాపురం శ్రీ కృష్ణ చైతన్య ఆశ్రమంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ట



రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: ఈనెల 14'న ఆర్యాపురం శ్రీ కృష్ణ చైతన్య మిషన్, ఆశ్రమంలో శ్రీ కృష్ణ చైతన్య మహా ప్రభువుల 538 ఆవిర్భావ మరియు ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ఇన్చార్జి శ్రీపాద హరిదాసు బ్రహ్మచారి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన,8 గంటలకు స్వామివారికి అభిషేకం,అర్చన శృంగార హారతి,10 గంటలకు హోమం, పూర్ణాహుతి, ధ్వజస్తంభం పునః ప్రతిష్ట మహోత్సవం జరుగనుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6.30 నుంచి వర్తమాన ఆచార్య భక్తికంకణ వన మహారాజ్ చే మహాప్రభువుల లీలా ప్రవచనం,మహా అభిషేకం,108 రకాల పిండివంటలతో మహారాజభోగం,హారతి,హోలీ, తీర్థప్రసాద వితరణ జరుగుతాయని, భక్తులంతా కార్యక్రమాల్లో పాల్గొనాలని శ్రీపాద హరిదాసు బ్రహ్మచారి తెలిపారు

# ప్రజలపై విద్యుత్ బిల్లు ల బాదుడే బాదుడు

## ఇల్ల పట్టాలు హామీ పత్రాలు ఇచ్చిన వారికి స్థలం చూపించాలి




రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో అనేక సమస్యలు తెలిపిన ప్రజలు ఇల్ల పట్టాలు (హామీ పత్రాలు) ఇచ్చిన వారికి ఇంటి స్థలం చూపించాలి సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు మార్చి 8 నుండి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నగరం ఆవలోని వాంబే గృహాలు లో ప్రతీ బ్లాకు లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు యాత్ర నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నాయకులు బి.పూర్ణిమ రాజు మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యల్ని తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. వీటిలో ప్రధానంగా గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజమండ్రి నగరంలో సుమారు 20 వేల మందికి ఇళ్ల పట్టాలు (హామీ పత్రాలు ) ఇచ్చి నేటికీ వాటికి స్థలం చూపించలేదని తెలిపారు. వెంటనే హామీ పత్రాలు ఇచ్చిన వారికి స్థలం చూపించాలని పూర్ణిమ రాజు డిమాండ్ చేశారు. వెలుగుబంద గ్రామంలో పట్టాలు ఇచ్చి వారికి ఇల్లు ఇప్పించాలని నగరంలో వేలాదిమంది అద్దె ఇల్ల లో అద్దె భారంతో బాధపడుతున్నారని అర్హులైన పేదలందరికీ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు బిల్లుల భారం తీవ్రంగా మోపుతుందని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు అని తెలిపారు. గత ప్రభుత్వం మోపిన ట్రూ ఆఫ్ చార్జీల బారాన్ని కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని దీనివల్ల సగటున 200 నుంచి 500 రూపాయలు ప్రతి కుటుంబానికి నెలకి అదనంగా భారం అవుతుందని ఈ భారాన్ని తక్షణమే విరమించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు పెట్టేటువంటి నిర్ణయాన్ని ప్రభుత్వం వి రమించుకోవాలని ప్రజలపై విద్యుత్ భారాలను తొలగించాలని ఈ యాత సందర్భంగా డిమాండ్ చేశారు. సిపిఎం ఈ ప్రజా చైతన్య యాత్ర మార్చి 17 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ బృందంలో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఐ.సుబ్రహ్మణ్యం, డి వై.ఎఫ్. ఐ నాయకులు వి.రాంబాబు,రాజేష్ పాపయ్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం ఉమా మార్కండేయస్వామి ఆలయానికి లంబసింగి నుంచి ధ్వజస్తంభం

## కృషి చేస్తున్న శెట్టి జగదీష్.. చెక్కా రవిశంకర్



రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: మార్చ్:13 గోదావరి గట్టున ఉన్న ఉమా మార్కండేయస్వామి ఆలయం విశిష్టత... చరిత్ర మాటల్లో చెప్పలేని. 150 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రాచీన దేవాలయం ఇది. కోరిక కోర్కెలు తీర్చే ఈ ఉమా మార్కండేయుడిని దర్శించుకునేందుకు నిత్యం భక్తులు తరలివస్తుంటారు. ఎందరో ప్రముఖులు ఈ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అయితే ఆలయంలోని ధ్వజస్తంభం శిధిల స్థితికి చేరుకోవడంతో అది ఏ సమయంలో ఒరిగిపోతుందేమోనన్న ఆందోళన అందిలో ఉంది. ఈ విషయాన్ని గుర్తించిన తెలుగుదేశం పార్టీ 22వ డివిజన్ శెట్టి జగదీష్ ఆ ధ్వజస్తంభం పున ప్రతిష్టకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన మేరకు చెక్కా రవిశంకర్ అనే దాత సహకారంతో పూనుకున్నారు. ఆ ఇరువురు గత ఏడాదిగా ధ్వజస్తంభం కోసం అడ్డ తీగల, రంపచోడవరం, మారేడుమిల్లి, అరకు తదితర ప్రాంతాల్లోని భారీ చెట్లను పరిశీలించారు. సుమారు 60 అడుగుల భారీ చెట్టు కావాల్సి ఉండగా ఎక్కడా లభించలేదు... చివరికి లంబసింగిలోని లోతుగడ్డ వద్ద ఓ భారీ వృక్షం లభించడంతో దానిని రాజమహేంద్రవరం తరలించేందుకు శెట్టి జగదీష్, దాత చెక్కా రవిశంకర్ కృషి చేస్తున్నారు. ఏడాదిగా చెట్టును వెతకడం కోసం, ఆ చెట్టును లంబసింగి నుంచి రాజమహేంద్రవరం తరలించేందుకు, అలాగే ఉమా మార్కండేయస్వామి ఆలయంలో పాత ధ్వజస్తంభాన్ని తొలగించి కొత్త దానిని ఏర్పాటు చేసేందుకు కావాల్సిన పూజాది కార్యక్రమాల నిర్వహణ అంతా చేసేందుకు సుమారు రూ. 25 లక్షలు ఖర్చు అవుతోందని శెట్టి జగదీష్ తెలిపారు. స్వామి సేవలో తరించడం తన మనస్సుకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని, భక్తులు కూడా సహకారాలు అందించాలని కోరారు. అతి త్వరలోనే లంబసింగి నుంచి రాజమహేంద్రవరానికి కొత్త ధ్వజస్తంభాన్ని తరలించడం జరుగుతుందని శెట్టి జగదీష్ తెలిపారు

# 'యువత పోరు' జయప్రదానికి పిలుపు

తాళ్లపూడి : పలనాడు జ్యోతి: ఎన్‌డిఎ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో విఫలమైందని, దీన్ని నిరసిస్తూ ఈ నెల 12న చేపట్టే 'యువత పోరు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు. తాడిపూడి సర్పంచ్ నామా గోపాలం ఇంటి వద్ద యువత పోరుకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చి అన్ని రంగాల కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## కాలుష్య కాసారం

దేశం కాలుష్య కాసారంగా మారుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. స్విస్ ఎయిర్ టెక్నాలజీకి చెందిన ప్రతిష్టాత్మక సంస్థ 'ఐక్యు ఎయిర్' తాజాగా విడుదల చేసిన 'ది వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్-2024' ప్రకారం ప్రపంచంలోని 20 అత్యంత కాలుష్య నగరాల్లో 13 మన దేశంలోనే ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధాని నగరంగా ఢిల్లీ కొనసాగుతూనే ఉంది. అస్సాం-మేఘాలయ సరిహద్దుల్లోని బైర్నిహట్ పట్టణం వాయు కాలుష్యంలో ఢిల్లీని మించిపోయి, అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానంలో నిలవడం మరింత ఆందోళనకరం! మేఘాలయకు చెందిన ఈ చిన్న నగరంలో అభివృద్ధి పేరుతో విచ్చలవిడిగా పరిశ్రమలు ఏర్పాటు చేయడమే ఈ పరిస్థితికి కారణం. ఈ నివేదిక ప్రకారం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బహామాస్, బార్బడోస్, గ్రెనడా, ఎస్టోనియా, ఐస్‌లాండ్ దేశాలు మాత్రమే ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల మేరకు వాయు కాలుష్యాన్ని నియంత్రించగలిగాయి. భారత్ 2023తో పోలిస్తే అత్యధిక కాలుష్య ర్యాంకుల్లో మూడవ స్థానం నుండి ఐదవ స్థానానికి చేరి కొంత మెరుగైన ఫలితాలు సాధించినట్టు నివేదిక పేర్కొంది. పి.ఎం 2.5 స్థాయిని 7 శాతానికి తగ్గించగలిగింది. అయినప్పటికీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్ తదితర దేశాల సరసన డేంజర్ జోన్‌లోనే కొనసాగుతుండటం, కాలుష్య నగరాల సంఖ్య పెరుగుతుండటం పొంచిఉన్న ముప్పునకు నిదర్శనం.

చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ 2023 లోనే కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవిత కాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ హెచ్చరిక చేసింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలకు మించిన కాలుష్యంలో దేశంలోని మొత్తం జనాభా మగ్గుతోంది. ప్రతి క్యూబిక్ మీటర్‌కు 40 మైక్రోగాముల కాలుష్యానికి అనుమతి ఇస్తూ మన దేశం రూపొందించుకున్న సొంత నాణ్యతా ప్రమాణాలు సైతం ఆచరణలో అమలు కావడం లేదు. జాతీయ పరిమితి కన్నా అధికంగా కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో దేశంలోని 67.4 శాతం జనాభా జీవనం సాగిస్తోంది. 2023లోనే విడుదలైన 'ది లాన్‌సెట్ ప్లానెటరీ హెల్త్' నివేదిక ప్రకారం మన మహా నగరాలన్నీ వాయు కాలుష్యంతో అతలాకుతలమౌతున్నాయి. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం ద్వారా దేశం మొత్తం మీద ప్రజానీకం సగటున 5.2 సంవత్సరాల జీవితాన్ని కోల్పోతున్నారు. వాయు కాలుష్య సంబంధిత రోగాల ద్వారా ప్రతి సంవత్సరం 15 లక్షల మంది మరణిస్తున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న వాటిలో వాయు కాలుష్యం ఐదవ స్థానంలో నిలుస్తోంది. ఈ కారణంగా ఢిల్లీలో 50 శాతం మంది చిన్నారుల ఊపిరితిత్తులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే 2019 నవంబర్‌లో అత్యున్నత న్యాయస్థానం 'నరకానికన్నా అధ్వాన్నంగా ఢిల్లీ నగరం తయారైంది' అని వ్యాఖ్యానించింది. ఆ సమయంలోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్ మిశ్రా 'పేలుడు పదార్థాలు అమర్చి ప్రతి ఒక్కరినీ చంపేయడం మంచిది.' అని అన్నారంటే అప్పటికే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అయినా, పాలకులలో స్పందన లోపించడంతో, ఆ దుస్థితి దేశమంతా విస్తరిస్తోంది.

వాయు కాలుష్యానికి, వాతావరణ మార్పులకు దగ్గర సంబంధం ఉన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ల పేరుతో కార్పొరేట్లకు ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు దేశ వ్యాప్త వాయు కాలుష్యంలో 51 శాతానికి పరిశ్రమలు వెదజల్లే విష వాయువులే కారణమని తెలినా నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరచడం ద్వారా వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉన్నప్పటికీ స్పందన శూన్యం. స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరుతో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పలు పాలసీల్లోనూ కాలుష్య నియంత్రణ చర్యల ప్రస్తావన లేకపోవడం తీవ్రమైన లోపం! కార్పొరేట్ల లాభాల కోసం సామాన్యుల ప్రాణాలను సమిధలుగా చేసే ఈ తరహా విధానాలను ప్రభుత్వాలు ఇప్పటికైనా విడనాడాలి. తక్షణం కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. అడవులను పరిరక్షించడంతో పాటు, వీలైన అన్ని ప్రాంతాల్లోనూ చెట్లను పెంచాలి. ఈ తరహా చర్యలే కాలుష్య కోరల నుండి ప్రజానీకాన్ని కాపాడుతాయి.

## పాఠశాల కార్మికుల వేతనాలు పెంచాలి: సిఐటియు



గిద్దలూరు :పలనాడు జ్యోతి: గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం దగ్గర బుధవారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల పారిశుధ్య (ఆయా) కార్మికుల సమస్యలపై ధర్నా నిర్వహించి అనంతరం గిద్దలూరు తహశీల్దార్ ఎం ఆంజనేయరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టీ ఆవులయ్య, బి నరసింహులు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుంచి ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న స్కూల్ శానిటైజర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాజకీయ వేధింపులు ఆపాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు, నెలకు రూ.6,000తో కార్మికుల కుటుంబాల జీవనం ఇబ్బందిగా కొనసాగుతున్నదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని, 2024 జనవరి నుంచి మార్చి వరకూ పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో స్కూల్ శానిటైజర్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె షబీర, వై రాధ, మేరీ, జహీరా, సీఐటీయూ నాయకులు డి థామస్ పాల్గొన్నారు.

## ఈతకెళ్లిన ఇద్దరు విద్యార్థులు మృతి

పల్నాడు జిల్లా :పలనాడు జ్యోతి: ఈతకని కాల్వలో దిగి ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలైన ఘటన నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం సమీపంలో బుధవారం సాయంత్రం జరిగింది. రూరల్ పోలీసుల వివరాలు ప్రకారం ప్రకాశం జిల్లా రాపర్ల మండలం మాచవరం గ్రామానికి చెందిన తేజ్ కుమార్ (19), కురిచేడు మండలం వీరయ్యపాలెం గ్రామానికి చెందిన బొరిగొర్ల వెంకట గోపి (22), మరో ఇద్దరు యువకులతో కలిసి ఒకే ద్విచక్ర వాహనంపై పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని చిలకలూరిపేట మేజర్ కాల్వలో ఈతకు వెళ్లారు. ఈతకు దిగిన కాసేపటికి తేజ్ కుమార్, వెంకటగోపి కాలువలో ఇటీవల నిర్మించిన డ్రాప్ వద్ద గుంతలో చిక్కుకుని మృతి చెందారు. మృతుడు తేజ్ కుమార్ ఎఎం రెడ్డి కళాశాలలో డిప్లొమా మూడే ఏడాది చదువుతుండగా, వెంకట గోపి నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజీలో సిఎస్‌సి బ్రాంచ్ 3వ ఏడాది చదువుతున్నాడు. వీరు కోటప్పకొండ రోడ్డులోని మహేశ్వరి పిజి హాస్టల్‌లో ఉంటున్నారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. వెంకట గోపి తండ్రి పదేళ్ల కిందట గుండెపోటుతో మృతి చెందగా తల్లి లచ్చమ్మ పొలం పనులు చేసుకుంటూ కుమారుడిని చదివించుకుంటున్నారు.

# మనసులో మాట

## ఆదివాసీల అమ్మ!



వృత్తిరీత్యా ఆమె ఒక ఉపాధ్యాయురాలు. కానీ ఆదివాసీలకు ఆమె అమ్మగా మారారు. ఓవైపు బడిలో పాఠాలు బోధిస్తూనే, అడవి బిడ్డల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారు ఆదిలాబాద్ జిల్లా మానవహక్కుల వేదిక అధ్యక్షురాలు ఆత్రం సుగుణ. ఆదివాసీల హక్కుల గొంతుగా ఆమె ప్రయాణం ఎలా మొదలైందో 'నవ్య'తో పంచుకున్నారు. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే...

'మాది కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండలంలోని పుల్లార అనే మారుమూల గిరిజన గ్రామం. నా చిన్నతనమంతా మా అమ్మమ్మ వాళ్ల ఊరైన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్‌లోనే గడిచింది. అక్కడికి సమీపంలోని తపాలపూర్ లో 10వ తరగతి వరకు చదువుకున్నా. నా 13వ ఏటనే ములిమడుగు (కొమ్ముగూడెం) గ్రామానికి చెందిన ఆత్రం భుజంగరావుతో వివాహం జరిగింది. ఆ తర్వాత నా భర్త ప్రోత్సాహంతో ఎంఏ. బీఈడీ చదివాను. 2008లో టీచర్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ప్రభుత్వ పాఠశాలలో సోషల్ సబ్జెక్టు బోధిస్తున్నా! అదంతా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఆదివాసీల బాధలను అతి దగ్గర నుంచి చూశాను. అప్పటి నుంచి వారి కోసం ఏదైనా చేయాలన్న తపన నాలో మొదలైంది. ఉపాధ్యాయురాలుగా బాధ్యతగా నిలబడి.... వారి హక్కుల కోసం కలబడేందుకు సిద్ధమయ్యాను.

ఆ సంఘటన నన్ను కదిలించింది1995లో మా గ్రామ వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్)లో సభ్యురాలిగా పని చేశా. అప్పుడే అందరితో కలిసి అడవి భూముల్లో మొక్కలు నాటి సంరక్షించాం. మాఊరికి చెందిన కొందరు ఆదివాసులు అడవిలోని చెట్లను నరికి పోడు వ్యవసాయం చేసుకునేవారు. పోడు సాగు చేస్తున్నందుకు అటవీ శాఖాధికారులు వారిని అరెస్టు చేసి తీసుకెళ్లారు. దీంతో మా గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. బతికేందుకే భూమిని సాగు చేసుకుంటున్న ఆదివాసీలను అధికారులు అడ్డుకోవడం ఏమిటి? అనే ప్రశ్న నన్ను వెంటాడింది. ఆ ప్రశ్న నన్ను వారి హక్కుల కోసం పోరాడేలా చేసింది.

అప్పుడే ఎంపీటీసీ ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచాను. తరువాత బీడీ కార్మికుల సంఘం అవ్వాల్ కమిటీలోనూ పని చేశాను. ఆ తర్వాత తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి జిల్లా అధ్యక్షురాలిగా తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ జిల్లా చైర్మన్‌గా, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశా. ప్రస్తుతం టీపీటీఎఫ్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా పని చేస్తూ ఆదివాసీల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తున్నాను. భార్యాభర్తల గొడవలు మొదలుకొని భూ సమస్యల పరిష్కారం, మద్యపాన నిషేధం.. ఇలా స్థానిక మహిళలతో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశాను. నా సేవలను గుర్తించిన తేనా (తెలంగాణ ఎన్ఆర్ఐ అసోసియేషన్) ప్రశంసా పత్రంతో పాటు రూ.50వేల నగదును అందించింది. ఆ మొత్తాన్ని నేరుగా పేద గర్భిణులకే అందించాను. ఆదివారం, సెలవు దినాల్లో మారుమూల గ్రామాల్లోకి వెళ్లి ఆదివాసీల సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపిస్తున్నాను. లాక్‌డౌన్ సమయంలో ఆకలితో అలమటిస్తున్న గిరిజనులకు ఆహార వస్తువులను సరఫరా చేశా. కనీసం మంచి నీటి సౌకర్యం లేక మూత్రపిండాల వ్యాధులతో బాధపడు తున్న వారికి అండగా నిలిచాను. 35మంది అనాథ పిల్లలను హైదరాబాద్ లోని దుండిగల్ స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలలో చేర్పించాను. టైగర్ జోన్‌లో ఉన్న ఆలీనగర్, దొంగపల్లి, రాంపూర్, మైసాంపేట్, గండిగోపాల్‌పేట్ గ్రామాల్లో పర్యటించి ప్రజల్లో ధైర్యాన్ని నింపాను.

తప్పును ఎత్తి చూపితే తప్పంటున్నారుప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అవినీతిని ఎత్తి చూపితే తప్పంటున్నారు. సాటి మనిషిగా పేద ప్రజలకు సేవ చేయడం తప్పెలా అవుతుంది? ఇప్పటికే తెలంగాణ ఉద్యమం, ఆదివాసీలతో కలిసి పోరాటాలు చేసినందుకు కేసులు పెట్టారు. ఇప్పుడు దేశద్రోహం కేసును పెట్టి పూర్తిగా నా గొంతును నొక్కాలని చూస్తున్నారు. సామాజిక న్యాయం, ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేయకుండా నన్ను అడ్డుకుంటున్నారు. నాకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని అంటున్నారు. దీనిని రుజువు చేస్తే నా కుటుంబమంతా ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నాం. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ విషయాలను తెలుసుకుంటే మంచిదని భావిస్తున్నా. ఆదివాసీల అమ్మ!ఆయనే నాకు స్ఫూర్తి!మానవహక్కుల కోసం తన జీవితాన్నే ధారపోసిన బాలగోపాల్ నాకు స్ఫూర్తి. ఆయనతో పాటు ప్రొఫెసర్ బుర్ర రాములు నాకు ఆదర్శం. ఆదిలాబాద్ ఏజెన్సీలో వైద్య సేవలు మెరుగు పడడానికి బాలగోపాల్ ఎంతో కృషి చేశారు. ఆయన చొరవతోనే మారుమూల గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పడ్డాయి. ఆదివాసీల గుండెకాయలాంటి జీవో నెంబర్ 3 రావడానికి ఆయనే కారణం. ఆదివాసీ సమాజానికి బాలగోపాల్ ఎంతో చేశారు. ఆయన స్ఫూర్తిగా ముందుకు సాగుతున్నాను."

# ఆయుష్

## క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవలసిందే!




క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే అంత తేలికగా నయం చేయవచ్చు. అయితే క్యాన్సర్‌ను గుర్తించడంలో రెండు అంశాలు ఎంతో కీలకం. అవి.. 1. క్యాన్సర్ వ్యాధి ముందస్తు లక్షణాల గురించి తెలుసుకోవడం 2. స్క్రీనింగ్.


1) ముందస్తు లక్షణాలు: గడ్డలు, అసాధారణ రక్తస్రావం, దీర్ఘకాలం పాటు అజీర్తి మొదలైనవి క్యాన్సర్ ముందస్తు లక్షణాల్లో కొన్ని. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి, పెద్ద పేగు క్యాన్సర్‌లను ఈ లక్షణాల ద్వారా ముందుగానే గుర్తించవచ్చు. 2) స్క్రీనింగ్: ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో నిగూఢంగా ఉన్న క్యాన్సర్‌ను స్క్రీనింగ్‌తో గుర్తించవచ్చు. లక్షణాలు బయటపడని వ్యక్తుల్లో నిర్వహించే సాధారణమైన, సులభమైన పరీక్ష ఇది.

వీరికి క్యాన్సర్ ముప్పుపొగ తాగడం, పొగాకు నమలడం(జర్దా, పాన్ మసాలా, గుట్కా) అలవాట్లు ఉన్నవారుమద్యానికి బానిసలైనవారు, కాలేయ వ్యాధులు కలిగినవారువ్యాయామం చేయనివారు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకునేవారు, ఊబకాయులు పీచు పదార్థం తక్కువగా, మసాలాలు ఎక్కువగా తినేవారుమహిళలకు క్యాన్సర్ పరీక్షలు తప్పనిసరి40 ఏళ్లు దాటిన మహిళలు ఏడాదికోసారి వైద్యుల సహాయంతో రొమ్ము పరీక్ష, మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి.20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు మహిళలు మూడేళ్లకోసారి వైద్యులతో రొమ్ము పరీక్ష చేయించుకోవాలి.20 ఏళ్లు నిండిన మహిళలు, కణుతులు, గడ్డల కోసం ఇంటి దగ్గరే రొమ్ములు పరీక్షించుకుంటూ ఉండాలి.

సెక్స్‌లో పాల్గొనడం మొదలుపెట్టిన మూడేళ్ల నుంచి గర్భాశయ ముఖద్వారానికి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. సాధారణ పి.ఎ.పి పరీక్షా పద్ధతిలో ఏడాదికోసారి స్క్రీనింగ్ చేయించుకోవాలి. లిక్విడ్ బ్రెస్ట్ పి.ఎ.పి పరీక్ష రెండేళ్లకోసారి చేయించుకుంటే సరిపోతుంది. 30 ఏళ్లు పైబడిన వాళ్లు, మూడేళ్లకోసారి పి.ఎ.పి పరీక్ష, హెచ్.పి.వి డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది. కానీ హెచ్.ఐ.వి ఉన్నవారు, అవయవ మార్పిడి, కీమోథెరపీ చేయించుకున్నవారు, మత్తుపదార్థాలకు బానిసలైనవారిలో రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఏడాదీ పైన చెప్పిన పరీక్ష చేయించుకోవాలి. పదేళ్లు నిండిన ఆడపిల్లలకు, 46 ఏళ్ల లోపు మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఇప్పించడం వల్ల 90% ఈ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చు.

పురుషులకు సైతం...ఫ ప్రోస్టేట్ క్యాన్సర్: 60 ఏళ్లు నిండిన పురుషులు ప్రతి ఏడాదీ ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ రక్తపరీక్ష, డిజిటల్ రెక్టల్ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరికైనా ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లయితే, 40 ఏళ్ల వయసు నుంచే ప్రోస్టేట్ స్క్రీనింగ్ చేయించుకోవాలి.

## విటమిన్ సప్లిమెంట్లు ఎవరికి?



విటమిన్ సప్లిమెంట్లు ఎవరికి?అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్సంఎఎ 93979 79750కొవిడ్ పాండమిక్ సమయంలో విటమిన్ డి, జింక్‌లతో రోగనిరోధకశక్తిని పెంచుకోవచ్చనే విషయం ప్రచారంలోకి వచ్చిన తర్వాత, అవసరం ఉన్నా, లేకపోయినా విటమిన్ సప్లిమెంట్ల వాడకం ఊపందుకుంది. అయితే కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లోనే అదనపు సప్లిమెంట్లు అవసరమవుతాయి.

ఆరోగ్యకరమైన వ్యక్తుల్లో ఆహారం ద్వారా, అంతర్గతంగా ఉత్పత్తవడం ద్వారా విటమిన్లు శరీర జీవక్రియలకు తోడ్పడుతూ ఉంటాయి. కాబట్టే ప్రతి ఒక్కరూ సమతులాహారం తీసుకోవాలని వైద్యులు చెప్తూ ఉంటారు. అయితే అదనంగా విటమిన్లను సప్లిమెంట్ల రూపంలో తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, కేన్సర్లు, జ్ఞాపకశక్తి క్షీణించడం లాంటి దీర్ఘకాలిక రుగ్మతల నుంచి రక్షణ పొందే అవకాశం ఉండదనే విషయం గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి ఏదైనా వ్యాధి నుంచి కోలుకుంటున్న క్రమంలో వైద్యులు సూచించిన మేరకు మాత్రమే విటమిన్ సప్లిమెంట్లను వాడుకోవాలి. అయితే పోషకాహార లోపానికి గురయ్యే కొందరు వ్యక్తులకు ఈ సప్లిమెంట్ల అవసరం ఉంటుంది. వాళ్లు ఎవరంటే...

పెద్దలు: సరిగా భోంచేయలేని వాళ, అజీర్తి కలిగి ఉండేవాళ్లు, పోషక శోషణ శక్తి తగ్గిన పెద్దలు సప్లిమెంట్లు తీసుకోవాలి.గర్భిణులు: గర్భంలో బిడ్డ ఆరోగ్యంగా, ఎటువంటి అవయవ లోపాలు లేకుండా ఆరోగ్యంగా పెరగడం కోసం...పిల్లలు, టీనేజర్లు: పోషకాహార లోపంతో బాధపడే పిల్లలు, టీనేజర్లుమందుల వాడకం: యాంటి బయాటిక్స్, రక్తపోటు, ఛాతీలో మంట, పార్కిన్‌సన్స్ వ్యాధికి మందులు వాడుతున్న వాళ్లు.వెయిట్ లాస్: ఏదైనా సర్జరీ తదనంతరం లేదా వెయిల్ లాస్‌లో భాగంగా పరిమిత ఆహారం తీసుకునేవాళ్లు. ఆరోగ్య సమస్యలు: అల్సరేటివ్ కొలైటిస్ లేదా సిలియాక్ డిసీజ్ ఉన్నవాళ్లు.



## షాహీ నవాబీ బిర్యానీ



కావలసినవి : బాసుమతి- అరకిలో (సగం ఉడికించినవి), బోన్‌లెస్ మీట్- ఒక కిలో (బాగా కడిగి, ముక్కలుగా కట్ చేయాలి), పెరుగు-500 గ్రాములు, అల్లంవెల్లుల్లి పేస్టు- నాలుగు నుంచి ఆరు టీస్పూన్లు, పచిమిర్చి-నాలుగు, పెద్ద ఉల్లిపాయలు-10 (ముక్కలుగా), నిమ్మరసం-పావు కప్పు, కారం-అర టీస్పూను, సాజీరా-కొద్దిగా, కొత్తిమీర, పుదీనా తరుగు-ఒక్కొక్కటీ గుప్పెడు, కుంకుమపువ్వు, యాలకులు, దాల్చినచెక్క-కొద్ది కొద్దిగా, శాఫ్రాన్ రంగు నీళ్లు- మూడు చుక్కలు, లవంగాలు-రెండు, నూనె- రెండు కప్పులు, నెయ్యి- రెండు టీస్పూన్లు, ఉప్పు- తగినంత.

తయారీవిధానం : మటన్‌ముక్కల్లో అల్లంవెల్లుల్లి పేస్టును వేసి బాగా కలిపి గంటపాటు నాననివ్వాలి. ఊతరిగిపెట్టుకున్న ఉల్లిపాయలను తక్కువ మంటపై బ్రౌన్ ర ంగులోకి వచ్చేవరకూ వేగించి రెడీగా పెట్టుకోవాలి. ఉల్లిపాయముక్కలు చల్లారిన తర్వాత బాగా మెత్తగా చేయాలి. నానబెట్టిన మటన్ ముక్కల్లో వేగించిన ఉల్లిపాయల పేస్టు (మూడొంతుల మేర), పెరుగు, కారం, దాల్చినచెక్క, పచ్చిమిర్చి పేస్టు, యాలకులు, సాజీరా, కొత్తిమీర తరుగు, లవంగాలు, శాఫ్రాన్ రంగు నీళ్లు, పుదీనా తరుగు, తగినంత ఉప్పు అన్నీ వేసి ఈ మిశ్రమాన్ని బాగా కలపాలి. కొద్దిగా నీళ్లల్లో ఒక చెంచా ఉప్పు, దాల్చినచెక్క, లవంగం, యాలకులు, పుదీనా, కొత్తిమీర తరుగు వేసి మసాలా నీళ్లు ప్రిపేర్ చేసుకోవాలి. పెద్ద పాత్ర తీసుకుని అందులో సగం ఉడకబెట్టిన బాసుమతి బియ్యాన్ని ఒక పొరలా వేయాలి. కుంకుమపువ్వు, నిమ్మరసం, నెయ్యి, మిగిలిన వేగించిన ఉల్లిపాయ పేస్టును ఆ పొరపై వేయాలి. దానిమీద నానబెట్టిన మటన్ ముక్కల్ని పరచాలి. మటన్ ముక్కలపై మిగిలిన సగం ఉడికిన బియ్యాన్ని పొరలా వేయాలి.ఈ పొరపై మసాలా నీళ్లను చల్లాలి. తర్వాత ఆ గిన్నెపై మూతపెట్టి దాన్ని తవామీద ఉంచి స్టవ్ మీద సన్నని మంటపై ఉడికించాలి. పదిహేను నిమిషాల తర్వాత స్టవ్‌పై నుంచి పాత్రను దించాలి. దానిపై కొత్తిమీర, పుదీనాతరుగును చల్లి నిమ్మకాయ చెక్కలతో అలంకరిస్తే 'షాహీ నవాబీ బిర్యానీ' రెడీ.

# ఓం అంతర్యామి

## తరగని శుభాలిచ్చే పర్వం



వైశాఖ శుద్ధ తదియ.... అక్షయ తృతీయ. ఇది మహిమాన్వితమైన పర్వదినం. మన సంకల్పాలన్నిటినీ 'అక్షయం'గా అంటే తరిగిపోనివిగా చేసే శుభదినం. అక్షయ తృతీయ ప్రత్యేకతను భవిష్య, శివ పురాణాలు శ్లాఘించాయి. ప్రతి యుగం ఒక్కొక్క పవిత్రమైన రోజున ప్రారంభమైనట్టు జ్యోతిష శాస్త్రం చెబుతోంది. కృతయుగం వైశాఖ శుద్ధ తదియ నాడు, త్రేతాయుగం కార్తీక శుద్ధ నవమినాడు, ద్వాపర యుగం భాద్రపద బహుళ త్రయోదశి నాడు, కలియుగం మాఘ బహుళ అమావాస్య నాడు ఆరంభమయ్యాయని పేర్కొంటోంది. అక్షయ తృతీయ పర్వాన్ని కృతయుగం నాటి నుంచే జరుపుకొంటున్నారని పురాణాలు చెబుతున్నాయి. ఆ యుగంలో ధర్మదేవత నాలుగు పాదాల మీద నడిచిందనీ, జన బాహుళ్యం సకల సౌభాగ్యాలనూ అక్షయంగా అనుభవించారనీ పురాణ కథలు పేర్కొంటున్నాయి. తరగని శుభాలిచ్చే పర్వంసింహగిరిపై చందనస్వామిగా...అక్షయ తృతీయ ప్రాముఖ్యతను భాగవత పురాణం వివరించింది. అది ప్రహ్లాద చరిత్రకు సంబంధించినది. ప్రహ్లాదవరదుడైన శ్రీ వరాహ లక్ష్మీ నారసింహుడు ఎంతో కాలం పాటు సింహాచల క్షేత్రంలో పూజలు అందుకున్నాడు. ఆ తరువాత ఆరాధనలు లేక... విగ్రహాలు పుట్టలలో కనుమరుగైపోయాయి. తదనంతర కాలంలో షట్చక్రవర్తులలో ఒకరైన పురూరవుడు వ్యాహ్యాళికి వెళుతున్న సమయంలో అతని రథం వినువీధిలో ఆగిపోయింది. కారణం తెలుసుకున్న చక్రవర్తి... సింహగిరి మీద ఉన్న పుట్టను తొలగించి, అర్చా మూర్తులను అభిషేకించి, ఆలయం నిర్మించాడు. పురూరవుడి భక్తి శ్రద్ధలకు మెచ్చిన శ్రీహరి అక్షయ తృతీయ రోజున అతడికి దర్శనం ఇచ్చి.... "ఈ ఒక్క రోజునే నా నిజరూప దర్శనం లభిస్తుంది. అర్చామూర్తుల చుట్టూ తొలగించిన పుట్టమన్ను ఎంత బరువు ఉందో... అంత బరువున్న చందనాన్ని ఏడాదిలో మిగిలిన కాలమంతా నా విగ్రహానికి పూయాలి" అని ఆదేశించాడు. ఆ పుట్ట మన్ను బరువు పన్నెండు మణుగులు. కాలక్రమంగా ఈ పద్ధతిలో కొంత మార్పు జరిగింది. అక్షయ తృతీయ, వైశాఖ, జ్యేష్ట, ఆషాఢ పౌర్ణమి తిథుల్లో... మూడేసి మణుగుల బరువున్న చందనాన్ని పూస్తారు. ఈ కారణంగా సింహాచలాధీశుడు ఏడాదంతా చందనం పూతలో ఉంటాడు. భారతదేశంలోని సుప్రసిద్ధమైన 32 నారసింహ క్షేత్రాల్లో సింహాచలం ఒకటి. అక్షయ తృతీయ రోజున ఇక్కడ చందనోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఆ రోజున నారసింహుని నిజరూప దర్శనానికి దేశమంతటి నుంచీ భక్తులు విచ్చేస్తారు. స్వామిను దర్శించుకొని, అక్షయమైన అనుగ్రహాన్ని పొందుతారు.

రథాలకు అంకురార్పణ...నీల మాధవుడే సింహాచలాధీశుడనీ, అతడే పూరీలో జగన్నాథుడిగా ప్రభవించాడనీ ఒడిశా వాసుల విశ్వాసం. పూరీ క్షేత్రంలో ఆషాఢ శుద్ధ విదియ రోజున రథోత్సవం జరుగుతుంది. ఆలయంలోని మూలవిరాట్టులైన జగన్నాథ, సుభద్ర, బలభద్రుల కోసం... మూడు వేర్వేరు రథాలను నిర్మించడానికి అంకురార్పణ అక్షయ తృతీయనాడు జరుగుతుంది. రథోత్సవం నాటికి రథాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతారు.

# ఉప్పు సత్యాగ్రహంపై విద్యార్థులకు అవగాహన

యర్రగొండపాలెం :పలనాడు జ్యోతి: యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఉప్పు సత్యాగ్రహం గురించి బిఏ చదువుతున్న విద్యార్థులు బుధవారం నాటక రూపంలో ప్రదర్శించారు. 1930 మార్చి 12వ అహమ్మదాబాద్‌లోని శబర్మతి ఆశ్రమంలో చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం గురించి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్‌నాయుడు, డాక్టర్ పి ప్రదీప్ మాట్లాడుతూ ఉప్పుపై ఆంగ్లేయ ప్రభుత్వం పన్ను విధించడాన్ని నిరసిస్తూ జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేపట్టిన మహోజ్వలమైన ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి 1930వ సంవత్సరం మార్చి 12వ తేదీన మహాత్మాగాంధీ దండియాత్రను ప్రారంభించారు. గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించినప్పుడు, ఇది కోట్లాది భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొనడానికి స్ఫూర్తినిచ్చింది. గుజరాత్ సముద్రం తీరం వెంబడి 400 కిమీల పాటు సాగిన మహాత్ముని యాత్ర 1930వ సంవత్సం ఏప్రిల్ ఆరో తేదీన దండిని చేరుకుంది. అక్కడే, మహాత్ముని సమక్షంలో వేలాదిగా ప్రజలు చట్టవిరుద్ధంగా సముద్ర జలాల నుంచి సొంతంగా ఉప్పును తయారు చేశారు. చట్టాలను ఉల్లంఘించి గాంధీజీ అరెస్టయ్యారు. ఈ ఉద్యమంలో భాగంగా మద్యపానశాలలు, విదేశీ వస్త్ర దుకాణాల ముందు ధర్నా, రాస్తారోకో వంటి నిరసన కార్యక్రమాలు అహింసాయుతంగా నిర్వహించారు. గాంధీజీ పిలుపుతో దేశం నలువైపుల నుంచీ ఉద్యమ నాయకుడి సారథ్యంలో ప్రజలు నిరసనలు తెలిపారు. అస్సాంలోని సిల్హెట్, బెంగాల్‌లోని నౌఖాలీ, మద్రాస్ రాష్ట్రంలోని మద్రాస్, ఆంధ్ర, కేరళలోని కాలికట్, ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్,



నేటి పాకిస్తాన్‌లోని (ఆనాటి భారత్) పెషావర్ తదితర ప్రాంతాల్లో ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం వివిధ రూపాల్లో జరిగింది. గహర్వాల్ ప్రాంతంలో ప్రజలపై కాల్పులు జరపడానికి సైనికులు నిరాకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో వస్త్ర పరిశ్రమ కార్మికులు సమ్మెకు దిగారు. 'ఎత్తిన జెండా దించని' ఉద్యమం కూడా ఇందులో భాగంగా ప్రారంభమైంది. తోట నర్సయ్య నాయుడు ఆంధ్రలో ఎత్తిన జెండా దించని స్వాతంత్ర్యయోధుడిగా కీర్తిపొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టర్మ్ ఫీజులతో సంబంధం లేకుండా పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజులు కట్టించుకోవాలి : ఏఐఎస్ఎ




తిరుపతి (క్యాంపస్) :పలనాడు జ్యోతి: టర్మ్ ఫీజులతో సంబంధం లేకుండా పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజులు కట్టించుకోవాలని ఏఐఎస్ఎ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో స్థానిక ఎస్వియు ఆర్ట్స్ కళాశాల ఉపాధ్యక్షులు ఆచార్య భాస్కర్ రెడ్డికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్పులు రాక విద్యార్థులు అల్లాడిపోతుంటే మరోపక్క పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలి అంటే టర్న్ ఫీజు కచ్చితంగా చెల్లించాలి అనే నిబంధన పెట్టడం ఎంతవరకు సమంజసం అని వాపోయారు. ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ లు విడుదల చేయకపోతే విద్యార్థులు ఏం చేస్తారు అని వారు విమర్శించారు. టర్మ్ ఫీజుతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ సెమిస్టర్ పరీక్ష ఫీజులు చెల్లించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు అందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన వైస్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని టర్మ్ ఫీజుతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజులు చెల్లించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ అధ్యక్షు కార్యదర్శి రంజిత్ కుమార్, చిన్న, నాయకులు రాజు, వేణు, కృష్ణవంశీ, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలేరు నదిపై చప్టా నిర్మించాలి: సిపిఎం

టంగుటూరు :పలనాడు జ్యోతి: సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఈ రోజు చింతలపాలెం, రామనాథపురం గ్రామాల్లో పర్యటన చేసింది. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న పాలేరుపై చప్టా లేనందున, రోడ్డు లేనందున తాము చాలా ఇబ్బంది పడుతున్నామని ఆ గ్రామాల ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకొనివచ్చారు. ఈ బృందానికి చప్టా నిర్మించాల్సిన ప్రాంతాన్ని, గుంతలు పడి, ఇసుకతో ఉన్న రోడ్డును చూపించి రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రామనాథపురం గ్రామంలో రోడ్డుకు ఒక వైపు నందనవనం పంచాయతీలో, రెండోవైపు పలుకూరు పంచాయతీలో ఉండటం వల్ల తమకు చాలా ఇబ్బంది కరంగా ఉందని ప్రజలు బృందానికి తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జీ శ్రీనివాస్, టీ రాము, వి మోజెస్, తానికొండ నారాయణరావు, తన్నీరు సుబ్బారావు, దావులూరి కృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్టాండు పరిసరాలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

కడపఅర్బన్: నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 200 మంది బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. అక్కడ ఉండే 150 కిలోల ప్లాస్టిక్ పేపర్లు, చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం యువ అధికారి సైదా నాయక్ విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవాగుణం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతలు కలిగి ఉండాలని తెలిపారు. వారు నిర్వర్తించాల్సిన విధులను గురించి వివరించారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలని సమాజంలో స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎన్ఎన్ సమన్వయకర్త డా.ఎన్.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రి శాఖ సహకారంతో ప్రతి ఏటా




ఒక పబ్లిక్ ప్లేస్‌లో సామూహిక స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం ఆర్టీసీ బస్టాండ్లో చేపట్టామన్నారు. విద్యార్థులు స్వచ్ఛతా కార్యక్రమంలో విరివిగా పాల్గొంటున్న ఇతరులను భాగస్వామ్యం చేయాలన్నారు.

# యువతకు, విద్యార్థులకు కవయిత్రి మొల్ల మాంబ జీవితం ఆదర్శం

పల్నాడు : కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అన్నారు. గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాలులో కవియిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసి ఉందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారని అన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవియత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం స్టాంప్ కూడా రిలీజ్ చేసిందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కుమ్మరి నాయకుల కోరిన విధంగా ప్రభుత్వ నియమ నిబంధన అనుసరించి మట్టిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని కోరారు. మట్టిని ఎవరు తీసుకెళ్తున్నారు అనేదానిపై నిగా ఉంచాలని అన్నారు.

# పొట్టి నిక్కరులో అందాల వేదిక




2006 నుంచి సినిమా ప్రపంచంలో కొనసాగుతున్న అందాల వేదిక మొదట్లోనే క్యూట్ హీరోయిన్ గా మంచి గుర్తింపును అందుకుంది. అంతేకాకుండా వచ్చిన కొత్తలోనే ఈ బ్యూటీ విభిన్నమైన తరహాలో సినిమాలు చేసుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంది. కేవలం మాస్ కమర్షియల్ సినిమాలో మాత్రమే కాకుండా హారర్ సినిమాలు కూడా చేసింది. ముఖ్యంగా రాఘవ లారెన్స్ తో చేసిన ముని సినిమా ఆమెకు బాగా కలిసి వచ్చింది. ఇక తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా తమిళ్ తెలుగు అలాగే కన్నడ చిత్ర పరిశ్రమలో వరుసగా అవకాశాలు అందుకుంది. ఆమె కెరీర్ లో పెద్దగా స్టార్ హీరోలతో సినిమాలు చేయకపోయినప్పటికీ కూడా మీడియం రేంజ్ హీరోలతో మాత్రం బాగానే వర్క్ చేసింది. ఇక తెలుగులో అయితే బాణం సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు అందుకుంది. అప్పట్లో మాత్రం చాలా క్యూట్ లుక్ తో ఆకట్టుకునేది. కానీ ఇప్పుడు మాత్రం వేదిక పూర్తిస్థాయిలో తన స్టైల్ ను మార్చేసింది. గ్లామరస్ బ్యూటీల నుంచి పోటీ ఎక్కువ రావడంతో ఆమె కూడా గ్లామర్ డోస్ పెంచే ప్రయత్నం చేస్తుంది. మూడు పదుల వయసు దాటినా కూడా ఇంకా 16 ఏళ్ల అమ్మాయి తరహాలోనే కనిపిస్తూ ఉంటుంది. ఇక రీసెంట్ గా అమ్మడు అలాగే పొట్టి జీన్స్ నిక్కర్ లో చాలా అందంగా కనిపించింది. గతంలో బికినీ అందాలతో కూడా మైమరిపించిన బ్యూటీ ఇప్పుడు ఈ లుక్ లో మాత్రం చాలా ఘాటుగా ఉంది అంటూ ఫాలోవర్స్ అయితే పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఇక వేదిక ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా ఇతర ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ముఖ్యంగా కన్నడ తమిళ ఇండస్ట్రీలో ఆమెకు వరుసగా అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం అయితే తెలుగు తమిళ్ హిందీలో కలిపి మొత్తంగా 6 సినిమాలో అయితే చేస్తోంది. ముఖ్యంగా తమిళ్ తెలుగులో జంగిల్ అనే ఒక ద్విభాషా సినిమా కూడా చేస్తోంది. అలాగే కొన్ని హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు చేయడానికి కూడా ఈ బ్యూటీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# నివేదా నేచురల్ లుక్స్.. కుర్రాళ్లు క్లీన్ బౌల్డ్..!

కోలీవుడ్ అందాల భామ నివేదా పేతురాజ్ సినిమాలతో ఎంత సందడి చేస్తున్నా తన నో మేకప్ లుక్ తో ఫ్యాన్స్ ని అలరిస్తుంది. సాధారణంగా హీరోయిన్స్ వారి రియల్ ఫేస్ అదే నండి నో మేకప్ లుక్ ని చూపించడానికి ఇష్టపడరు. కానీ నివేదా మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. తను షూటింగ్ టైం లోనే మేకప్ తో కనిపిస్తుంది మామూలు టైం లో మాత్రం నో మేకప్ అంటుంది. అంతేనా తన మేకప్ లెస్ పిక్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేసి హంగామా చేస్తుంది. హీరోయిన్స్ ని ఎలాగైనా ఇష్టపడే వారి ఫ్యాన్స్ ఈ మేకప్ లెస్ ఫోటోస్ కూడా లైకులు కొట్టేస్తుంటారు. ఈ క్రమంలోనే నివేదా పేతురాజ్ ఈ మేకప్ లెస్ పిక్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడింది. లేటెస్ట్ గా అమ్మడు వైట్ అండ్ వైట్ నైట్ వేర్ లో క్యాజువల్ లుక్ తో ఫోటో షూట్ చేసింది. అలా సరదాగా దిగి తన సోషల్ మీడియాలో షేర్ చేసినట్టు ఉంది. ఇలా షేర్ చేసిందో లేదో అలా ఆమె ఫ్యాన్స్ వాటిని వైరల్ చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఉన్న కథానాయికల్లో సూపర్ టాలెంట్ ఉన్న హీరోయిన్ గా నివేదా తనకు తగిన ఛాన్స్ లు అందుకుంటుంది. తన దాకా వచ్చిన ప్రతి అవకాశాన్ని కాదనకుండా చేస్తూ మెప్పిస్తున్న నివేదా పేతురాజ్ ప్రస్తుతం తెలుగులోనే దూసుకెళ్తుంది. ఆల్రెడీ కోలీవుడ్ లో తన టాలెంట్ చూపించిన అమ్మడు ఇప్పుడు టాలీవుడ్ లో తన సత్తా చాటుతోంది. సినిమాతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా తెలుగు ఆడియన్స్ కి మరింత దగ్గర అవుతుంది నివేదా పేతురాజ్. విశ్వక్ సేన్ హీరోగా వస్తున్న ధంకీ సినిమాలో నటిస్తున్న నివేదా ఆ తర్వాత మరో రెండు సినిమాలు డిస్కషన్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమని ఎగ్జైట్ అవుతున్న నివేదా పేతురాజ్ ఇక్కడ వరుస



ఛాన్స్ లు వస్తే చెన్నై నుంచి హైదరాబాద్ షిఫ్ట్ అవ్వాలని కూడా అనుకుంటుంది. తన నేచురల్ యాక్టింగ్ తో ఇచ్చిన పాత్రలకు పూర్తి న్యాయం చేస్తూ వస్తున్న నివేదా ఈమధ్య గ్లామర్ సైడ్ కూడా చూపించాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. కెరీర్ లో ఫస్ట్ టైం ధంకీ సినిమాలో స్కిన్ షో చేసినట్టు తెలుస్తుంది. మరి ఈ టాలెంటెడ్ యాక్ట్రెస్ కూడా గ్లామర్ షో చేయడం మొదలు పెడితే మాత్రం అవకాశాలు వరుసగా వస్తాయని చెప్పొచ్చు.




# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.

# బాబోయ్.. మళ్లీ పెంచేసిన ముద్దుగుమ్మ

రాఘవేంద్ర రావు సినిమా కొత్త పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శ్రీలీలా. ఈ అమ్మడు మొదటి సినిమాతో నిరాశ పరిచింది. పెళ్లి సందడి మినిమం కలెక్షన్స్ ను కూడా రాబట్టలేకపోయింది. అంతే కాకుండా మినిమం పాజిటివ్ రివ్యూలు కూడా రాలేదు. పెళ్లి సందడి ఫెయిల్ అయినా కూడా శ్రీలీలా కు భలే క్రేజ్ దక్కింది. అందంతో పాటు డాన్స్ విషయంలో మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా అందమైన ముద్దుగుమ్మ శ్రీలీలా ను చూడగానే చూపు తిప్పుకోనివ్వని అందం ఆమె సొంతం. అందుకే అందమైన శ్రీ లీలా పెళ్లి సందడి ఫ్లాప్ అయినా కూడా ఆఫర్లు దక్కించుకుంది. మొదటి సినిమా ఫెయిల్ అయినా కూడా పారితోషికం పెంచిన ఘనత ఈ అమ్మడికే దక్కింది. ధమాకా సినిమా తో తాజాగా శ్రీలీలా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కు జోడీగా నటించిన ఆ సినిమా తో శ్రీలీలా క్రేజ్ మరింతగా పెరిగింది. దాంతో ఈ అమ్మడు మళ్లీ పారితోషికం పెంచేసింది అంటూ వార్తలు వస్తున్నాయి. శ్రీలీలా కమర్షియల్ గా ధమాకా సినిమాతో సక్సెస్ దక్కించుకున్న నేపథ్యంలో ఈ సారి మరింత ఎక్కువ రెమ్యూనరేషన్ ను పెంచినట్లుగా ఆమె తో సినిమా చేయబోతున్న వారు చెబుతున్నారట.



Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)